

భారీగా వచ్చిన జనసైనికులు, పవన్ కల్యాణ్‌తో బాలశౌరి, కుమారుడు అనుదీప్

జనసేనానితో బాలశౌరి

పవన్‌కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక

- భారీ ప్రదర్శనగా తరలిన అనుచరులు

(విజయవాడ - ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం వైసీపీ ఎంపీ వల్లభనేని బాలశౌరి జనసేన పార్టీలో చేరారు. ఆదివారం మధ్యాహ్నం గుంటూరులోని తన నివాసం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన ఆయన మంగళగిరిలోని జనసేన కార్యాలయానికి చేరుకున్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ఆయన అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జనసేన కార్యాలయానికి బయలుదేరడానికి ముందు ఆయన గుంటూరు నాజ్ సెంటర్ వద్ద ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో సతీసమేతంగా పూజలు చేశారు. అనంతరం పార్టీ కార్యాలయానికి చేరుకుని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకొన్నారు. బాలశౌరితోపాటు ఆయన కుమారుడు అనుదీప్ కూడా జనసేన కండువా కప్పుకున్నారు. బాలశౌరి చేరిక సందర్భంగా మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఆయన అభిమానులు పెద్దఎత్తున కార్లు, ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా మంగళగిరి జనసేన కార్యాలయానికి తరలి వెళ్లారు. బాలశౌరి మచిలీపట్నం పార్లమెంటు స్థానం నుంచి టీడీపీ- జనసేన ఉమ్మడి అభ్యర్థిగా బరిలో దిగనున్నారు.



భారత్‌సాల్ట్‌పై

ఆశలు..!

ఈ సీజన్‌కు పనులు ప్రారంభించాలని నిర్ణయం

కోన, పోలాటితిప్ప, పల్లెతుమ్మలపాలెం గ్రామస్తులు కంపెనీ యాజమాన్యంతో పేర్ని నాని చర్చలు

మచిలీపట్నం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం మండలంలోని భారత్‌సాల్ట్ కంపెనీలో ఈ సీజన్ పనులు ప్రారంభించే అంశం ఓ కొలిక్కి వచ్చింది. భారత్‌సాల్ట్ కంపెనీ వద్ద కోన, పల్లెతుమ్మలపాలెం, పోలాటితిప్ప గ్రామస్తులు, కంపెనీ ప్రతినిధులు, ఎమ్మెల్యే పేర్ని నాని ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఈ సీజన్‌లో సాల్ట్ కంపెనీలో నెలన్నర రోజులుగా పనులు ప్రారంభించక పోవడంతో తమ ఉపాధి నిలిచిపోయిందని అన్నారు. సాల్ట్ కంపెనీ భూములను ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేయడం, ఈ అంశంపై కంపెనీ యాజమాన్యం, ప్రభుత్వం కోర్టును ఆశ్రయించడంతో ఈ కంపెనీ కొనసాగుతుందా? లేక మూసివేస్తారా? తెలియకుండా ఉందని గ్రామస్తులు ఈ సందర్భంగా అన్నారు. సాల్ట్ భూములను పోర్టు అనుబంధ పరిశ్రమలకు కేటాయించి తమ ఉపాధి అవకాశాలను దెబ్బతీసే ప్రయత్నం చేయవద్దని మూడు గ్రామాల ప్రజలు కోరారు. ఈ సందర్భంగా పేర్ని నాని చెన్నైలోని భారత్‌సాల్ట్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడారు. ఈ సీజన్‌లో పనులు ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తాను చూసుకుంటానని పేర్ని నాని హామీ ఇవ్వడంతో వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

- **ఎన్నికల వ్యూహంలో భాగమేనా?**

భారత్ సాల్ట్ కంపెనీలో కోన, పోలాటితిప్ప, పల్లెతుమ్మలపాలెం గ్రామాలకు చెందిన 2,500 మంది పని చేస్తూ ఉంటారు. ఏడాదిలో ఆరు నెలలకుపైగా వీరికి ఉపాధి ఇక్కడ దొరుకుతుంది. బందరుపోర్టుకు అనుబంధ పరిశ్రమలస్థాపన పేరుతో సాల్ట్‌కంపెనీకి లీజుగా ఇచ్చిన 6,500 ఎకరాల భూములను ఖాళీ చేయాలని గతేడాది సెప్టెంబరులో కలెక్టర్ నోటీసులు జారీ చేశారు. దీంతో కంపెనీ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు ఉన్న స్థితినే కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా అధికారులు ఉన్న స్థితి అంటే పనులు ప్రారంభించవద్దని మెలిక పెట్టారు. దీంతో మూడు గ్రామాల ప్రజలు గత వారం రోజుల్లో రెండు విడతలుగా సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు. భారత్ సాల్ట్ కంపెనీలో పనులు ప్రారంభించకుంటే ఉద్యమబాట పట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మూడు గ్రామాల్లో 5వేలకుపైగా ఓటర్లు ఉన్నారు. సాల్ట్ కంపెనీలో పనులు ప్రారంభించకుంటే వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ ఓట్లు పడవనే ఉద్దేశంతో పేర్ని నాని ఆదివారం సమావేశమయ్యారని గ్రామస్తులు చెప్పుకుంటున్నారు.

యువత సిద్ధం కావాలి

వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డిని తరిమికొట్టాలి..

- టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేశ్
- భవిష్యత్‌ను మార్చే సత్తా యువతకే ఉంది తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు చినబాబు
- జగన్‌పాలనలో అవినీతి రాజ్యం : కొనకళ్ల
- టీడీపీ వస్తేనే రాష్ట్ర భవిష్యత్ : యార్లగడ్డ
- గన్నవరంలో యువదళం బహిరంగ సభ
- వైసీపీ నుంచి భారీగా టీడీపీలోకి చేరికలు



- 6లో..

విజయవాడకు చెందిన ఒక విద్యార్థినికి గత ఏడాది నిర్వహించిన ఈఏపీసెట్‌లో 61 వేల ర్యాంకు వచ్చింది. కన్వీనర్ కోటాలో ఆమె ఐటీ చదువుతోంది. జేవీడీ (జగనన్న విద్యాదీవెన)కి దరఖాస్తు చేసుకుంది. కొద్దిరోజుల క్రితమే సీఎం జగన్ జేవీడీ విడుదలకు బటన్ నొక్కారు. అన్ని అర్హతలున్న ఆ యువతికి నిధులు జమకాలేదు. ఎందుకిలా జరిగిందని ఆన్‌లైన్‌లో అప్లికేషన్ స్టేటస్ పరిశీలిస్తే ఈఏపీసెట్ కాలమ్‌లో నాన్ ఎలిజిబుల్ అని ఉంది. ఇది చూసి ఆమె షాక్ తింది. ఇదే విషయాన్ని తండ్రికి చెప్పింది. ఇప్పటికిప్పుడు మొదటి సంవత్సరం ఇంజనీరింగ్‌కు అయ్యే రూ.78వేలు ఎక్కడి నుంచి తీసుకురావాలని ఆమె తండ్రికి బెంగ పట్టుకుంది.

ప్రసాద్ స్కూల్ స్థాయి నుంచి ఎస్‌సీసీ విద్యార్థి. తండ్రి ప్రైవేటు ఉద్యోగి. ఈఏపీసెట్‌లో ర్యాంకు సంపాదించి కన్వీనర్ కోటాలో ఇంజనీరింగ్ సీటును సంపాదించుకున్నాడు. ప్రసాద్ సోదరి విశాఖలో ఇంజనీరింగ్ చదువుతోంది. ఆమెకు జేవీడీ జమ అయింది. ఆమెతోపాటే దరఖాస్తు చేసుకున్నా ప్రసాద్‌కు మాత్రం జేవీడీ జమ కాలేదు. అప్లికేషన్ స్టేటస్ పరిశీలిస్తే సెట్ ఎలిజిబులిటీ నో అని చూపిస్తోంది. ఇప్పుడు అతడి తండ్రిలో ఫీజు కోసం ఆందోళన మొదలైంది.



ఇంజనీరింగ్‌లో జేవీడీ బెంగ

ఆందోళన కలిగిస్తున్న 'సెట్ నాట్ ఎలిజిబుల్'

(ఆంధ్రజ్యోతి - విజయవాడ) : 'ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేస్తున్నాం. బటన్ నొక్కి నేరుగా విద్యార్థులు, తల్లుల అకౌంట్‌లో డబ్బులు జమ చేస్తున్నాం' - జగనన్న విద్యాదీవెన సభలో సీఎం జగన్ చెప్పిన మాటలు ఇవి. ఈ మాటలు సభలో ఉన్న వారికి ఆనందాన్ని కలిగించినా, ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఆందోళన కలిగిస్తున్నాయి. వారి తల్లిదండ్రులకు ఫీజు బెంగను పెంచుతున్నాయి. కొద్దిరోజుల క్రితమే సీఎం జగన్ జేవీడీ నిధులను విడుదల చేసిన విషయం తెలిసిందే. సీఎం నొక్కిన బటన్‌తో జేవీడీ డబ్బులు ఈఏపీసెట్‌లో మొదటి విడత విడుదల చేసిన ర్యాంకులు జాబితాలో ఉన్న వారికి మాత్రమే జమయ్యాయి. రెండో విడత విడుదల చేసిన ర్యాంకుల జాబితాల ద్వారా సీట్లు సంపాదించుకున్న విద్యార్థులకు జేవీడీ విడుదల కాలేదు. ఇదే ఇప్పుడు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థులు ప్రస్తుతం ఇంజనీరింగ్ తరగతులకు హాజరవుతున్నారు. వారి జేవీడీ అప్లికేషన్ స్టేటస్‌ను జ్ఞానభూమి వెబ్‌సైట్లో పరిశీలిస్తే సెట్ ఎలిజిబులిటీ నో అని చూపిస్తోంది. అంటే ఈ విద్యార్థులు ఈఏపీసెట్‌లో ర్యాంకులు సాధించలేదని అర్థం. దీనితోపాటు పెండింగ్ ఎట్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ ఫర్ ఓటీపీ అని కనిపిస్తోంది. ఈ పెండింగ్‌లతో జేవీడీ నిధులు విడుదల చేస్తారా లేదా అని తల్లిదండ్రుల్లో ఆందోళన పెరుగుతోంది. ఈ నిధులను ఫీజు రీయింబర్స్‌మెంట్‌గా కళాశాలకు చెల్లించుకో వచ్చన్నది విద్యార్థుల తల్లిదండ్రుల భావన. ఒకవేళ ఈ డబ్బులు జమ కాకపోతే మొదటి సంవత్సరం ఫీజును ఎలా చెల్లించాలో వారికి తెలియడం లేదు.

కన్వీనర్ కోటా విద్యార్థులకు జమ కాని విద్యాదీవెన

- దరఖాస్తు స్టేటస్‌లో ఓటీపీ పెండింగ్
- సెట్ కేటగిరీలో ఎలిజిబులిటీ నో
- ఫీజుల కోసం కళాశాలల ఒత్తిడి
- ఆయా శాఖలకు అందుతున్న ఫిర్యాదులు
- తమ చేతుల్లో లేదంటున్న సంక్షేమ శాఖలు
- ఒత్తిడికి లోనవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

అసలేం జరిగింది?

2022-23 విద్యాసంవత్సరంలో ఈఏపీసెట్ (ఎంసెట్)కు ఇంటర్మీడియట్ విద్యార్థులు దరఖాస్తు చేసుకునే సమయానికి రెండో సంవత్సరం హాల్‌టికెట్లు రాలేదు. దీంతో మొదటి సంవత్సరం హాల్‌టికెట్ నంబర్‌తో దరఖాస్తు చేసుకున్నారు. 2023లో ఈఏపీసెట్‌లో ఇంటర్ మార్కులకు వెయిటేజ్ ఇచ్చారు. ఈ మార్కులు కలిపి ఈఏపీసెట్‌లో ర్యాంకులు కేటాయించారు. ఈఏపీసెట్‌లో ఎంత ర్యాంకు వచ్చిందో చూసుకోవాలంటే విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరం హాల్‌టికెట్ నంబరు వేయాలి. తర్వాత ఈఏపీసెట్ అధికారులకు విద్యార్థుల మొబైల్ నంబర్లు, కళాశాలలకు ఒక లింక్‌ను పంపారు. ఈ లింక్‌లో ద్వితీయ సంవత్సరం హాల్‌టికెట్ నంబర్ రిజిస్టర్ చేయాలని సందేశాలు పంపారు. విద్యార్థులు, కళాశాలలు ఈ లింక్‌ను తెరవగానే కొందరి నంబర్లు మాత్రమే స్వీకరించింది. కొందరు విద్యార్థులు రెండో సంవత్సరం హాల్‌టికెట్ నంబర్ నమోదు చేయగానే ఎర్రర్ వచ్చింది. తర్వాత ఎర్రర్ వచ్చిన విద్యార్థులు హాల్‌టికెట్ నంబర్‌ను లింక్‌లో ఎంటర్ చేయలేకపోయారు. కొన్నిరోజులకు ఈఏపీసెట్ ఫలితాలు విడుదల చేశారు. రెండో సంవత్సరం హాల్‌టికెట్ నంబర్లు ఎంటర్ చేసిన వారికి మాత్రమే వెయిటేజ్ మార్కులతో ర్యాంకును ప్రకటించారు. హాల్‌టికెట్ నంబర్లు ఎంటర్ చేయని విద్యార్థులకు ర్యాంకులు ప్రకటించలేదు. దీనిపై రాష్ట్రం నలుమూలల నుంచి ఫిర్యాదులు రావడంతో ఈఏపీసెట్ అధికారుల ఆ వెబ్‌సైట్‌లో రెండో సంవత్సరం హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేసుకునేందుకు కొన్నిరోజులు గడువు ఇచ్చారు. ఇది పూర్తయిన తర్వాత రెండో విడతగా విద్యార్థుల ర్యాంకులను ప్రకటించారు.

మొదటి, రెండో విడతలో విడుదల చేసిన ర్యాంకుల జాబితాలో ఉన్న విద్యార్థులు కన్వీనర్ కోటాలో వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్లు సాధించారు. 2023-2024 ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యాదీవెన కింద ఆయా కళాశాలల ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు. విద్యార్థుల్లో అర్హులను తేల్చడానికి ఆరు స్థాయిల్లో పరిశీలన కోసం ఈ దరఖాస్తులు సచివాలయాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్లకు వెళ్లాయి. అర్హతను వెల్ఫేర్ అసిస్టెంట్లు నిర్ధారించాక దరఖాస్తులు బీసీ విద్యార్థులకు చెందినవి బీసీ సంక్షేమ శాఖకు, ఎస్సీ విద్యార్థులకు చెందినవి సాంఘిక సంక్షేమ శాఖకు వెళ్లాయి. ఆయా అధికారులు వాటిని డిజిటల్ సిగ్నేచర్ వెరిఫికేషన్ చేశారు. జ్ఞానభూమి వెబ్‌సైట్‌లో అర్హులైన విద్యార్థులకు అడ్మిషన్ వివరాల కేటగిరీలో సెట్ టైపు ఆప్షన్‌లో సెట్ ఎలిజిబులిటీ నో అని కనిపిస్తోంది. దరఖాస్తులో స్టేటస్‌లో పెండింగ్ ఎట్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ ఫర్ ఓటీపీ అని కనిపిస్తోంది. దీనిపై తల్లిదండ్రులు ఆందోళనతో సంబంధిత సంక్షేమ శాఖ అధికారుల వద్దకు వెళ్తున్నారు. తమ చేతుల్లో ఏమీ లేదని వారికి అధికారులు సమాధానం చెబుతున్నారు. దీనిపై సాంఘిక సంక్షేమ శాఖలో టెక్నికల్ అధికారిని వివరణ కోరగా "వారం రోజుల్లో అన్నీ సర్దుకుంటాయి. యూనివర్సిటీల నుంచి ర్యాంకులకు సంబంధించిన పూర్తి సమాచారం కళాశాలలకు ఇంకా వెళ్లలేదు. ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉంది. ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని తెలిపారు.

రెండో జాబితాలో ఉన్న వారికి నో ఎలిజిబులిటీ

అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి..!

అధికార పార్టీకి అంటకాగిన జడ్పీ సీఈఓకు షాక్



అధికార పార్టీ నేతల అండదండలలో ఇష్టారీతిన విర్రవీగిన ఓ అధికారికి దిమ్మదిరిగే షాక్ తగిలింది. వైసీపీ నేతల కనుసన్నల్లో ఎంపీడీవోల బదిలీలకు ఆయన తెరదీశారు. ఇక ఎన్నికల విధులను నుంచీ బయటపడాలనుకున్నారు. ఆయనే జడ్పీ సీఈఓ జ్యోతిబసు. ఎన్నికల విధుల నుంచి తప్పించుకునేందుకు ప్రజాప్రతినిధుల ద్వారా కృష్ణా కలెక్టర్‌పై తీవ్ర ఒత్తిళ్లు తీసుకొచ్చారు. తొలుత విభేదించిన కలెక్టర్ చివరకు ఒత్తిళ్లకు తలొగ్గారు. జడ్పీ సీఈఓకు ఆ ఆనందం ఎక్కువసేపు నిలవలేదు. ఎన్టీఆర్ కలెక్టర్ రంగంలోకి రావడంతో కథ అడ్డం తిరిగింది. జ్యోతిబసుకు తిరువూరు ఎన్నికల విధులు కేటాయించి షాక్ ఇచ్చారు.

- ఎన్నికల విధుల నుంచి తప్పించుకునేందుకు జ్యోతిబసు విశ్వప్రయత్నం
- అధికార పార్టీ నేతలతో రెండుసార్లు కృష్ణా కలెక్టర్‌పై ఒత్తిళ్లు
- ఏమీ చేయలేక మినహాయింపు ఇచ్చిన రాజబాబు
- తిరువూరులో ఎన్నికల విధులు కేటాయించి షాక్ ఇచ్చిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబు జడ్పీ సీఈఓ జ్యోతిబసుకు తొలుత మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎంసీసీ)కి సంబంధించిన డ్యూటీ వేశారు. 2023 నవంబరు 21న ఈ మేరకు జడ్పీ సీఈఓకు ఆదేశాలు జారీ చేశారు. అప్పటి నుంచి ఎన్నికల విధుల నుంచి తప్పించుకునేందుకు కలెక్టర్‌పై తీవ్ర ఒత్తిళ్లు తీసుకురావటం ప్రారంభించారు. నెల రోజులకుపైగా ఒత్తిళ్లు రావటంతో.. చివరికి ఆయనను జనవరి 4వ తేదీన ఎన్నికల విధుల నుంచి కలెక్టర్ తప్పించారు.

స్థానిక జిల్లా అధికారుల వివరాలు కోరిన ఎన్నికల కమిషన్

రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి స్థానిక జిల్లాకు చెందిన వారి వివరాలను పంపాల్సిందిగా కృష్ణా కలెక్టర్‌కు ఆదేశాలు వచ్చాయి. జడ్పీ సీఈఓ స్థానిక జిల్లాకు చెందిన వ్యక్తి కావటంతో.. అతని పేరును కచ్చితంగా ఎన్నికల కమిషన్‌కు పంపించాల్సి ఉంది. స్థానికులను కచ్చితంగా బదిలీ చేయాల్సి ఉంటుంది. దీంతో బదిలీ భయం పట్టుకున్న జడ్పీ సీఈఓ మళ్లీ ఈ గండం నుంచి గట్టెక్కేందుకు తిరిగి అధికార పార్టీ పెద్దల చెంతకు చేరారు. అధికార పార్టీకి చెందిన ఓ కీలక నేత ద్వారా మళ్లీ కృష్ణా కలెక్టర్ రాజబాబుపై తీవ్ర ఒత్తిళ్లు తీసుకొచ్చినట్టు తెలిసింది. జడ్పీ సీఈఓను స్థానిక జిల్లా అధికారుల జాబితాలో పంపించవద్దని అధికార పార్టీ పెద్దల ఒత్తిళ్లతో కలెక్టర్ సందిగ్ధంలో పడ్డారు. రాజకీయ ఒత్తిళ్లతో ఇప్పటికే జడ్పీ సీఈఓకు ఎన్నికల విధుల నుంచి తప్పించారు. ఎలక్షన్ కమిషన్‌కు పంపించాల్సిన రిపోర్టును సరిగా ఇవ్వకపోతే కలెక్టర్‌పై చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంది. దీంతో కలెక్టర్ మొదట్లో అంగీకరించలేదని తెలుస్తోంది. కలెక్టర్ ఎన్ని చెప్పినా జడ్పీ సీఈఓ జ్యోతిబసు ఇక్కడి నుంచి కదలటానికి ఇష్టపడలేదు. చివరికి ఎన్నికల సంఘానికి పంపిన స్థానిక జిల్లా అధికారుల జాబితాలో జడ్పీ సీఈఓ పేరు పొందు పరచలేదని తెలుస్తోంది. అయితే ఆయన ఊపిరి పీల్చుకునేలోపే ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ దిమ్మ తిరిగే షాక్ ఇచ్చారు. జడ్పీ సీఈఓకు తిరువూరులో ఎన్నికల విధులు కల్పించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌పై ఏ విధంగా ఒత్తిళ్లు తీసుకురావాలా అని ఆలోచిస్తున్నారు.

అధికార పార్టీ నేతల కనుసన్నల్లో ఎంపీడీవోల బదిలీలు

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉమ్మడి కృష్ణా జిల్లాలో తలపెట్టిన ఎంపీడీఓల బదిలీలు అధికార పార్టీ నేతల కనుసన్నల్లో జరగటం తీవ్ర ఆరోపణలకు తావిస్తోంది. ఎన్నికలకు సంబంధించి ఇతర జిల్లాల ఎంపీడీవోలను ఉమ్మడి కృష్ణా జిల్లాకు కేటాయిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ఆదేశాల ప్రకారం ఉమ్మడి జిల్లాకు కేటాయింపు జరిగిన ఎంపీడీవోలకు కృష్ణా కలెక్టర్ మాత్రమే అంతర్గతంగా వివిధ మండలాలకు స్థానాలను కల్పించాల్సి ఉంది. దీనికి భిన్నంగా జడ్పీ సీఈఓ తానే చొరవ తీసుకుని ఎంపీడీవోలకు పోస్టింగులు ఇచ్చేశారు. అధికార పార్టీ నేతల సూచనల మేరకు ఎంపీడీవోలకు స్థానాలను కల్పించినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ బదిలీల మాటున ముడుపుల పర్వం కూడా నడిచిందని తెలుస్తోంది. రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు కూడా చేతులు మారినట్టు తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. డబ్బులు ఇచ్చిన వారికి దగ్గర స్థానాల్లో, డబ్బులు ఇవ్వని వారికి దూర ప్రాంతాల్లో కేటాయించటంపైనా విమర్శలు వస్తున్నాయి. తనతో సంబంధం లేకుండానే జడ్పీ సీఈఓ ఎంపీడీవోలను బదిలీ చేయటంపై కృష్ణా కలెక్టర్ రాజబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్గత బదిలీలు తాను చేయాల్సి ఉండగా... నువ్వేలా చేస్తావని నిలదీయటంతో.. జడ్పీ సీఈఓ నీళ్లు నమిలారు. ఆ తర్వాత కలెక్టర్ జోక్యంతో పలువురి బదిలీలను మార్చారు.

జోగి వల్లే దూరం!

వైసీపీ పెద్దలకు చెప్పినా పట్టించుకోలేదు

- అనుచరులతో ఆత్మీయ సమావేశంలో వసంత కృష్ణ ప్రసాద్
- నేడు ఐతవరంలో మరోసారి సమావేశం
- భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించనున్న వసంత



(విజయవాడ - ఆంధ్రజ్యోతి/నందిగామ) 'నేను ఎమ్మెల్యేగా ఉన్న మైలవరం నియోజకవర్గంలో జోగి రమేశ్ జోక్యం చేసుకుంటున్నాడని, నాకు ఇబ్బందికరంగా ఉందని పార్టీ పెద్దలతో పాటు సీఎం జగన్‌కు స్వయంగా విన్నవించాను. అయినా జోగి రమేశ్‌ను కట్టడి చేయలేదు. కొండపల్లి మున్సిపల్ ఎన్నికల్లో జోగి వర్గం వ్యతిరేకంగా పనిచేయటం వల్లే అక్కడ వైసీపీ ఓడిపోవాల్సి వచ్చింది. మంత్రి అయిన తర్వాత నియోజకవర్గంలో రమేశ్ జోక్యం ఇంకా ఎక్కువైంది. ఈ విషయాన్ని అధిష్ఠానం సీరియస్‌గా తీసుకోలేదు. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీలో పనిచేయడం ఇష్టంలేక పార్టీకి దూరంగా ఉంటున్నాను' అని మైలవరం వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వ్యాఖ్యానించారు. నందిగామ మండలం ఐతవరంలోని తన స్వగృహంలో ఆదివారం మైలవరం నియోజకవర్గానికి చెందిన తన అనుచరులతో వసంత కృష్ణ ప్రసాద్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తాను వైసీపీకి ఎందుకు దూరం కావాల్సి వచ్చిందన్న విషయాలను వారితో పంచుకున్నారు. వైసీపీలో తాను క్రమశిక్షణతో పనిచేసినా తనకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను సీఎంకు తెలిపేందుకు పలుమార్లు ప్రయత్నించానని, కానీ ఆయన్ను కలవడం కూడా కుదరలేదన్నారు.

నేడు ఐతవరంలో పార్టీ కార్యకర్తల సమావేశం

ఆదివారం నాటి ఆత్మీయ సమావేశం వివరాలను మీడియాకు వివరించేందుకు వసంత నిరాకరించారు. అన్ని విషయాలూ సోమవారం సాయంత్రం వెల్లడిస్తానని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఐతవరంలో నియోజకవర్గానికి చెందిన వైసీపీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాల్సిందిగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సమాచారం ఇచ్చారు. కొద్దికాలంగా వసంత వైసీపీ ప్రభుత్వంపై పరోక్ష విమర్శలు చేస్తూ వస్తున్నారు. సంక్షేమం ఒక్కటే కాదు... అభివృద్ధి కూడా ఎంతో ముఖ్యమని, దాన్ని వైసీపీ విస్మరించిందన్న ఆయన వ్యాఖ్యలను ఆ పార్టీ అధిష్ఠానం సీరియస్‌గా తీసుకుంది. అదే సమయంలో సిద్ధం సభకు జనసమీకరణ చేయబోనని, తానూ హాజరుకానని వైసీపీ పెద్దలకు వసంత చెప్పడంతో వారు హడావిడిగా మైలవరం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జిగా సర్నాల తిరుపతిరావును నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు.

చోడవరంలో ఆగని ఇసుక దందా

- ఆదివారం రాత్రి బోడె ప్రసాద్ తన అనుచరులతో మళ్లీ ఇసుక రీచ్‌లోకి
- రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన జోగి అనుచరులు

- 6లో..

యువత సిద్ధం కావాలి

వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డిని తరిమికొట్టాలి..

- టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేశ్
- భవిష్యత్‌ను మార్చే సత్తా యువతకే ఉంది
- యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు
- జగన్ పాలనలో అవినీతి రాజ్యం : కొనకళ్ల
- టీడీపీ వస్తేనే రాష్ట్ర భవిష్యత్ : యార్లగడ్డ
- గన్నవరంలో యువదళం బహిరంగ సభ
- వైసీపీ నుంచి భారీగా టీడీపీలోకి చేరికలు



మాట్లాడుతున్న టీడీపీ అధికార ప్రతినిధి రాజేశ్

గన్నవరం, ఫిబ్రవరి 4 : దళితులను మోసం చేసిన జగన్‌రెడ్డిని తరిమికొట్టేందుకు యువత సిద్ధం కావాలని టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేశ్ పిలుపునిచ్చారు. కృష్ణా, గుంటూరు జిల్లాలను నాశనం చేసి భూములకు ధరలేకుండా చేశారని మండిపడ్డారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబుకు లక్ష్మణుడిలా యార్లగడ్డ వెంకట్రావు నిలబడ్డారని చెప్పారు. తెలుగు యువత ఆధ్వర్యంలో యువదళం బహిరంగసభ ఆదివారం గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జరిగింది. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొసరాజు సాయి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజేశ్ మాట్లాడుతూ, రాజధాని లేకుండా చేసిన జగన్‌రెడ్డికి జిల్లా ప్రజలు రాజకీయ సమాధి కట్టాలన్నారు. చంద్రబాబు అమరావతిని రాజధాని చేస్తే అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి మూడు రాజధానుల పేరుతో ఈ ప్రాంతాన్ని నాశనం చేశారన్నారు. వైసీపీని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలన్నారు. నిజాయితీ పరుడైన యార్లగడ్డ వెంకట్రావును 2024లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ, దేశ భవిష్యత్‌ను మార్చే సత్తా యువతకే ఉందన్నారు. జగన్ రెడ్డి యువతను నాశనం చేశారని.. భావితరాల భవిష్యత్ బాగుపడాలంటే చంద్రబాబును సీఎం, యార్లగడ్డను



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నేతలు

ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత విజయయాత్ర గన్నవరం నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలను అణచివేయాలనే కుట్రలు సరికాదన్నారు. లోకేశ్ పాదయాత్రను అడుగడుగునా అడ్డుకోవాలని చూసినప్పటికీ ప్రజాబలంతో విజయవంతం అయిందన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతదేనని చెప్పారు. నియోజకవర్గ ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, మహానుభావులు పాలించిన గన్నవరం నేడు పనికిమాలిన స్థితిలోకి రావటం బాధాకరమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అధికారంలోకి వచ్చిన 9 మాసల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. యువతను బలోపేతం చేయాలనే లక్ష్యంతోనే యువదళం బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు. యువత భవిష్యత్ బాగుండాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని, చంద్రబాబు సీఎం కావాలన్నారు. తొలుత చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి, నాయకులు పరుచూరి నరేశ్, కొలుసు రాము, నూతలపాటి నాగభూషణం, సజ్జా అజయ్, జాస్తి వెంకటేశ్వరరావు, బోడపాటి రవి, కోనేరు సందీప్, ఆరుమళ్ల కృష్ణారెడ్డి, బచ్చుల బోస్, దొంతు చిన్న, చిరుమామిళ్ల సూర్యం, గూడవల్లి నర్సయ్య, మూల్పూరి సాయి కళ్యాణి, మండవ లక్ష్మి, మేడేపల్లి రమాదేవి, ఆళ్ల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి తెలుగు యువత నాయకులు భారీ సంఖ్యలో సభకు తరలివచ్చారు. పసుపు జెండాలతో గన్నవరం పసుపుమయమైంది. సభ ప్రాంగణం వద్ద యువత జై చంద్రబాబు, జై యార్లగడ్డ అంటూ నినాదాలు చేశారు. సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ కేరింతలు కొట్టారు.

టీడీపీలో భారీగా చేరికలు

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు చేరారు. నియోజకవర్గ ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో అంబాపురం, దండగుంట్ల, కేసరపల్లి, జక్కులనెక్కలం, బూతిమిల్లిపాడు, కొయ్యూరు, గన్నవరం, బొమ్ములూరు, బిళ్లనపల్లి, తేలప్రోలు తదితర గ్రామాల నుంచి సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్‌లు ఆయాగ్రామాల నాయకులు టీడీపీలోకి వచ్చారు. వీరికి కొనకళ్ల నారాయణ, యార్లగడ్డ వెంకట్రావు పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు.



అమ్మవారి దర్శనం కోసం క్యూలో వేచి ఉన్న భక్తులు

దుర్గగుడిలో భక్తజన సందడి

వన్‌టౌన్, ఫిబ్రవరి 3 : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తజన సందడి నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాలనుంచి భక్తులు తరలి వచ్చారు. అర్చకులు అరుణపారాయణ, సూర్య ఆరాధన చేశారు. సకల జనుల ఆయురారోగ్యాలు బాగుండాలని కోరుతూ సంకల్పం చేశారు. భక్తుల రద్దీని పురస్కరించుకుని అమ్మవారి దర్శనం శీఘ్రంగా అయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఏఈవో రమేష్ పర్యవేక్షించారు.



దుర్గమ్మను దర్శించుకున్న సినీనటులు

యువ సినీనటులు కిరణ్ అబ్బవరం, రక్షిత్‌లు దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ప్రసాదం, ఆశీర్వచనం అందచేశారు.

13 నుంచి సుబ్బారాయుడి బ్రహ్మోత్సవాలు



మోపిదేవి, ఫిబ్రవరి 4 : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని వాల్ పోస్టర్లను అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ఆదివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈనెల 13వ తేదీ నుంచి 17వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. 13వ తేదీ ఉదయం 11 గంటలకు స్వామివారిని పెండ్లి కుమారుడిని చేయుటతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 14వ తేదీ రాత్రి 7 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం, అనంతరం కళ్యాణ మహోత్సవం కన్నుల విందుగా జరుగుతుంది. 15వ తేదీ రాత్రి 8 గంటలకు స్వామివారి రథోత్సవం, 16వ తేదీ వసంతోత్సవం, 17వ తేదీ ద్వాదశ ప్రదక్షిణలు, పుష్పశయాలంకృత పర్యంక సేవతో ముగుస్తాయి. కార్యక్రమంలో ఈవో ఎస్.ఎస్.చక్రధరరావు పాల్గొన్నారు.



సంగీత కచేరీలో మహిళల త్యాగరాజ స్వరాభిషేకం

అలరించిన త్యాగరాజ పంచరత్న కృతులు

విజయవాడ కల్చరల్, జనవరి 4 : 'ఎందరో మహానుభావులు అందరికీ వందనములు.. చందురు వర్ణుని అంద చందమును హృదయారవిందమును జూచి బ్రహ్మానందమనుభవించు వారెందరో మహానుభావులు..' అంటూ సంగీత విద్వాంసుడు త్యాగరాజ స్వామి పంచరత్న కృతుల గోష్ఠి గానంలో శ్రోతలను పరమానంద భరితులను చేశారు. సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో సంగీత సన్మండలి, రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సద్గురు శ్రీ త్యాగరాజస్వామి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు ఆదివారం ఉదయం ఘనరాగ పంచరత్న కృతుల గోష్ఠి గానం నిర్వహించారు. 300 మందికి పైగా విద్వాంసులు పాల్గొని త్యాగరాజ స్వామికి స్వరాభిషేకం నిర్వహించారు. బృందగానంలో సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్, వేమూరి విశ్వనాథ్, పోపూరి శ్యాంసుందర్ గుడివాడ, కొత్తూరి షణ్ముఖ శ్రీరంజని, ఆస్ట్రేలియాకి చెందిన కె.సుధీర్ శర్మ, హైదరాబాద్‌కు చెందిన మృదురవల్లి, కేవీ బ్రహ్మానందం, చిట్టా కార్తీక్, వడ్లమాని శ్రీవిద్య, ఇంద్రకీలాద్రి శర్మ, కె.శశిధర్, బందరుకు చెందిన ద్రోనేంద్ర ఫణికుమార్, సీవీపీ శాస్త్రి, గండూరి శ్రీనివాస్ మూర్తి, పారుపల్లి సుబ్బరాయ ఫల్గున్, బెంగళూరుకు చెందిన అలేఖ్య, పోపూరి గాయత్రి, గౌరీనాథ్, అంజనా సుధాకర్, సుమతి రామ్మోహన్, విష్ణుభట్ల సోదరీమణులు, బీవీఎస్ ప్రసాద్, సద్గురు చరణ్, భమిడిపాటి శ్రీలలిత, కె.జగన్మోహిని, కనకదుర్గ, హేమాద్రి చంద్రకాంత్, శివానిలు కచేరీలో పాల్గొన్నారు. ఆకాశవాణి, దూరదర్శన్ ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఆకాశవాణి ప్రతినిధులు వి.వెంకటేశ్వర్లు, ఖుద్దూస్ పాల్గొన్నారు. ఇందులో 18 బృందాలు పాల్గొని గానం చేశాయి. మోదుమూడి సుధాకర్ పర్యవేక్షించారు.



'ఇంకానా' నాటికలో ఓ సన్నివేశం

నేటి సినీ రచయితలకు స్ఫూర్తి జంధ్యాల

విజయవాడ కల్చరల్, ఫిబ్రవరి 4 : హాస్య బ్రహ్మ జంధ్యాల నేటి సినీ రచయితలకు స్ఫూర్తి అని, కథానాయకుడికి మాటలతో సినిమాలో ప్రత్యేక ఉనికిని సృష్టించడం ఆయనతోనే ప్రారంభమైందని ప్రముఖ సినిమా మాటల రచయిత బుర్రా సాయి మాధవ్ అన్నారు. సమధుర కళానికేతన్ 50వ వార్షిక వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న 26వ తెలుగు హాస్యనాటికల పోటీల ముగింపు కార్యక్రమం ఆదివారం ముమ్మినేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో పీబీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో జరిగింది. వేదికపై సభలో జంధ్యాల స్మారక పురస్కారం, ప్రముఖ సినీ రచయిత బుర్రా సాయిమాధవ్‌కు అందజేసి సత్కరించా ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ, జంధ్యాల స్మారక పురస్కారం అందుకోవడం తన అదృష్టమన్నారు. నాటక రచనే తనకు తృప్తినిస్తుందన్నారు. ఎన్‌ఆర్‌ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఛైర్మన్ డాక్టర్ రావి వెంకట్రావు మాట్లాడుతూ, ఒక వ్యక్తిని ఏడిపించడం చాలా సులభం కానీ నవ్వించడం అంత తేలికైన విషయం కాదన్నారు. సభాధ్యక్షుడు సామంతపూడి నరసరాజు మాట్లాడుతూ, 50 సంవత్సరాలుగా నిరంతరాయంగా కళల అభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత సుమధురదే అన్నారు. ఎంసీ దాస్, న్యాయవాది దారా సత్యనారాయణ, సుమధుర సీనియర్ సభ్యులు టీవీఎస్ ఆంజనేయరాజు, కార్యదర్శి పీవీ భాస్కరశర్మ, డి.కైలాసరావులు పాల్గొన్నారు.

అలరించిన నాటిక ప్రదర్శనలు

నారాయణబాబు రచనకు వాసు దర్శకత్వంలో మహిళ చైతన్యవంతురాలు కావాలని ప్రబోధిస్తూ ఎస్.డి.ఎం సిద్ధార్థ కళాశాల విద్యార్థినులు 'ఇంకానా' నాటికను ప్రదర్శించారు. అనంతరం బి స్టూడియో హైదరాబాద్ బృందం 'న్యూ బాంబే టైలర్స్' ప్రదర్శించారు. ప్రముఖ యువ గాయని భమిడిపాటి శ్రీలలిత మధుర మధుర మీనాక్షి, భరత వేదమున పాటలను శ్రావ్యంగా వినిపించారు. కీర్తనా శ్రీనివాస్, ప్రణీత, బి.రాజశేఖర్, మల్లిక్ మనోరంజకంగా గానంచేశారు. లేఖ్యాభరణి బృందం, శృతి సమన్వి, సాయి వర్షితవర్మ, సింగారమణి అజయ్, వాసు, సంస్కారభారతి బృందాల నృత్య ప్రదర్శనలు అలరించాయి. ముత్యాల చెరీ స్వరూప్, చెకిత్ ప్రణయ్, వైష్ణవి వాయిద్య విన్యాసం అబ్బురపరిచింది. పిండిప్రోలు కృష్ణకుమారి బృందం వాయిద్య విన్యాసం, గానం ప్రేక్షకుల హర్షధ్వానాలు అందుకున్నాయి. పసుపర్తి శివరామ్ కుమార్ చిన్నారులను ఉత్సాహపరుస్తూ వ్యాఖ్యానం అందించారు.

చోడవరంలో ఆగని ఇసుక దందా

- జేసీకేసీ సంస్థ పేరుతో అక్రమ క్వారీయింగ్
- అనుచరులతో కలిసి అడ్డుకున్న బోడె
- రిజిస్టర్లలో ఎమ్మెల్యే తాలూకా వాహనాలకు లోడింగ్ అంటూ నెంబర్లు

పెనమలూరు, ఫిబ్రవరి 4 : చోడవరం రీచ్‌లో ఇసుక అక్రమ దందా కొనసాగింది. ఆదివారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో అక్రమ తవ్వకాలు జరిగే రీచ్‌కు బోడె ప్రసాద్ టీడీపీ, జనసేన కార్యకర్తలతో కలిసి వెళ్లారు. అక్కడభారీగా ఇసుక లోడింగ్ చేస్తున్న టిప్పర్లను అడ్డుకున్నారు. జేసీకేసీ సంస్థ తరపున క్వారీయింగ్ చేస్తున్నామంటూ సమాధానం చెప్పడంతో అక్కడే భైఠాయించారు. అక్కడ ఉన్న రిజిస్టర్లను పరిశీలించగా, ఎమ్మెల్యే వాహనాలకు లోడింగ్ అని ఉండటంతో పోలీసు, రెవెన్యూ అధికారులకు ఫోన్లు చేశారు. అనంతరం బోడె మాట్లాడుతూ, జేసీకేసీ సంస్థ పేరు చెప్పి జోగి రమేశ్ తన ముఠాతో అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఉదయం, సాయంత్రం, అర్థరాత్రి ఇసుకను దోచుకుంటున్న జోగి రమేశ్ అక్రమ మైనింగ్‌ను ప్రజల్లోకి తీసుకెళతానని పేర్కొన్నారు. ఇసుక రీచ్‌లో ఎమ్మెల్యే పేరుతో వాహనాలు, రిజిస్టర్ల ద్వారా జోగి అక్రమ దందాలు బయటపడ్డాయని పేర్కొన్నారు.



రీచ్‌లో రిజిస్టర్‌ను చూపిస్తున్న బోడె ప్రసాద్

సర్పంచుల చలో అసెంబ్లీ జయప్రదం చేయాలి

ఆకునూరు(ఉయ్యూరు), ఫిబ్రవరి 4 : గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14, 15 ఆర్థిక సంఘం నిధులు రూ. 8,629 కోట్లు దారిమళ్లించిన రాష్ట్రప్రభుత్వం తిరిగి సర్పంచుల ఖాతాల్లో జమచేయాలని, ఇతర డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ మంగళవారం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్, ఆంధ్రపదేశ్ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షుడు గోలి వసంతకుమార్ పిలుపునిచ్చారు. ఆకునూరులో ఆదివారం జరిగిన సర్పంచుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సర్పంచులకు విధులు, నిధులు, అధికారాలు లేకుండా చేసి ఉత్సవ విగ్రహాల్లా నిలబెట్టిందని ఆరోపించారు. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వక పోగా కేంద్రప్రభుత్వం పంపిన ఆర్థిక సంఘ నిధులు కూడా వాడుకుందని దుయ్యబట్టారు. గ్రామ సచివాలయాలు, వలంటీర్లు సర్పంచుల అధీనంలో పనిచేయించాలని, ఉపాధి హామీ నిధులను చట్టప్రకారం గ్రామ పంచాయతీలకు, సర్పంచుల చేత ఖర్చు చేయించాలని, గతంలో మాదిరిగా గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ ఇవ్వాలని, సర్పంచులు, ఎంపీటీసీలకు రూ.15వేలు ఎంపీపీలు, జడ్పీటీసీలకు రూ. 30వేలు గౌరవవేతనం, సర్పంచుల 16 డిమాండ్లు ఆమోదించాలని పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ నాయకత్వంలో తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో పార్టీలు, రాజకీయలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. సర్పంచులు సూరపనేని ప్రసాద్, షేక్‌జాన్‌బాషు, యెనిగళ్ల శిరీష తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం

- ఐఎంఏ, ప్రభుత్వ వైద్య సంఘం ప్రతినిధులు

గవర్నర్‌పేట, ఫిబ్రవరి 4 : వృత్తిపరంగా వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమ మార్గాన్ని ఎంచుకోవాల్సి వస్తుందని వివిధ వైద్య సంఘాల ప్రతినిధులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం ఏలూరు రోడ్డులోని హోటల్‌లో ఇండియాన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ప్రభుత్వ వైద్య సంఘం, ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ ఆసుపత్రుల సంఘం, ఏపీ ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్, జూనియర్ డాక్టర్స్ సంఘం ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం. జయచంద్ర నాయుడు మాట్లాడుతూ, 2008లో వైద్యులు, సిబ్బంది, ఆసుపత్రుల రక్షణ కోసం ప్రభుత్వం తెచ్చిన చట్టం సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో సవరణలు చేసి సమగ్ర చట్టం తీసుకురావాలని, సవరణకు సమయం సరిపోకుంటే ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. వైద్యులు స్వేచ్ఛగా సేవలు అందించే వాతావరణం కల్పించాలని కోరారు. డాక్టర్లపై ఎఫ్ఐఆర్ నమోదు సమయంలో సుప్రీంకోర్టు తీర్పులు, నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా రూల్స్ ఫ్రేమ్ చేయాలని కోరారు. ఆసుపత్రుల రిజిస్ట్రేషన్‌కు సింగిల్ విండో విధానం, ఫైర్ విభాగం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిర్ణయాలు ఆసుపత్రుల విషయంలో ఏకపక్షంగా తీసుకోకుండా ఐఎంఏతో సంప్రదించాలని కోరారు. డిమాండ్లకు ప్రభుత్వం స్పందించకుంటే తప్పనిసరి పరిస్థితిలో ఉద్యమబాట పడతామని, ఆసుపత్రులు మూసివేసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ జయధీర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యులు పూర్తిస్థాయిలో సేవలు అందిస్తున్నా తమ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఉదాసీనత వైఖరి అవలంబించడం సరికాదన్నారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ, వైద్యుల రక్షణ చట్టాన్ని సవరించాలని, వైద్యులపై కేసులు నమోదు చేసే సమయంలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించి అమలు చేయాలని కోరారు. సమావేశంలో ఐఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోలవరపు ఫణిధర్, రాష్ట్ర ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ నందకిషోర్, ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాణాల రమేష్, ఏపీ ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ రమేష్, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ చైతన్య, ఐఎంఏ విజయవాడ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ప్రమోద్, డాక్టర్ శివరామ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో సంఘీభావం ప్రకటిస్తున్న వైద్య సంఘాల ప్రతినిధులు

కేంద్ర పథకాలనూ నిలిపేస్తారా

- రాష్ట్ర రెల్లి పొలిటికల్ జేఏసీ మండిపాటు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 4 : కేంద్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు సఫాయి కర్మచారి పథకం ద్వారా అందించే పథకాలను రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేయడంపై రెల్లి పొలిటికల్ జేఏసీ కన్వీనర్ భూపతి అప్పారావు మండిపడ్డారు. ఈ పథకం అమలు చేయని కారణంగా రెల్లి కులస్తులు, ఇతర పారిశుద్ధ్య కార్మికులు రుణాలు పొందలేకపోతున్నారన్నారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. రెల్లి కులస్తుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అత్యధిక జనాభా కలిగిన విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో మూడు ఎమ్మెల్యే, ఒక పార్లమెంట్ సీటు తమకు కేటాయించాలన్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ సీటు ఇవ్వాలన్నారు. రాష్ట్రస్థాయి, యూనిట్‌స్థాయి నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జేఏసీ ముఖ్య సలహాదారు బిబ్బొలి లీలాకుమార్, సోమి కమల్‌కుమార్, మాడుగల లక్ష్మణ్, ప్రసాద్‌రెల్లి, గోపి, రాజు, అల్లం సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాలో రివర్ క్రాస్ ఈత పోటీలు

- పాల్గొన్న 433 మంది స్విమ్మర్లు

తాడేపల్లి, ఫిబ్రవరి 4 : ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 24వ కృష్ణానది రివర్ క్రాస్ రాష్ట్రస్థాయి ఈత పోటీలను ఆదివారం నిర్వహించారు. విజయవాడ దుర్గాఘాట్ నుంచి సీతానగరం వరకు జరిగిన పోటీల్లో ఏపీ, తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర నుంచి మొత్తం 367 మంది పురుషులు, 66 మంది మహిళలు పాల్గొన్నారు. ఆరు కేటగిరీలుగా పోటీలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు పోటీలను దుర్గాఘాట్ వైపు మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ సెలక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎంఎస్‌కె ప్రసాద్, దివీస్ లాబొరేటరీ లిమిటెడ్ మాజీ డైరెక్టర్ దివి మధుసూదనరావు, లైలా గ్రూప్ కంపెనీస్ డైరెక్టర్ గోకరాజు ఆదిత్యవర్మ ప్రారంభించారు. అనంతరం ఉండవల్లి కరకట్ట వద్ద వున్న ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గోకరాజు గంగరాజు మాట్లాడుతూ, వచ్చే ఏడాది 25వ కృష్ణానది రివర్ క్రాస్ ఈత పోటీలను జాతీయ స్థాయిలో నిర్వహిస్తామన్నారు. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ సెలక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎంఎస్‌కె ప్రసాద్ మాట్లాడుతూ, అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది విజయవంతంగా ఈత పోటీలను నిర్వహించడమే కాక ప్రతి ఏడాది సమ్మర్ కోచింగ్ క్యాంప్ ద్వారా ఉచితంగా ఈత నేర్పడం విశేషమన్నారు. మానసిక ఉల్లాసానికి దేహదారుఢ్యానికి ఈత ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దివి మధుసూదనరావు, అసోసియేషన్ అధ్యక్షుడు వెలగపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





ఎస్పైకి ఫిర్యాదు ఇస్తున్న జనసేన నేతలు

జనసేన జెండా దిమ్మె ధ్వంసం

- ఉద్రిక్తత.. పోలీసులకు ఫిర్యాదు

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి4 : భాస్కరపురం గాంధీబొమ్మ సెంటర్‌లో జనసేన ఎస్సీ నేత దివాకర్ మిత్రబృందం ఇటీవల నిర్మించిన జనసేన జెండా దిమ్మెను ఆదివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. అది తెలిసి నియోజక వర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ జన సైనికులతో పెద్ద ఎత్తున తరలివచ్చారు. తొలగించిన జెండా దిమ్మె స్థలం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. పోలీసులు జనసైనికులకు నచ్చచెప్పారు. జనసేనకు మద్దతుగా టీడీపీ నాయకులు మునిసిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లా ప్రచార కార్యదర్శి పీవీ ఫణికుమార్, చిన్నం సురేష్ తదితరులు సంఘటన స్థలానికి తరలి వచ్చారు. అనంతరం మచిలీపట్నంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

26 మంది పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌లపై వేటు

జి.కొండూరు, జనవరి 4 : మైలవరం నియోజకవర్గంలో రాజకీయ దుమారం రేగుతోంది. ఎమ్మెల్యే వసంత పార్టీని వీడుతుండటంతో వైసీపీ సర్కార్ వసంతపై చర్యలకు ఉపక్రమించింది. ఈ క్రమంలో ఆయన నియమించిన నియోజకవర్గంలోని 26 పీఏసీఎస్‌ల ఛైర్ పర్సన్లపై ప్రభుత్వం వేటు వేస్తూ శనివారం రాత్రి అఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జికు అధికారం ఇస్తూ జీవో విడుదల చేశారు. వేటు పడిన వారిలో మెజార్టీ పర్సన్ ఇన్‌చార్జిలు ఆది నుంచి వైసీపీలో కొనసాగిన వ్యక్తులు, పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కష్టపడిన వారు కావడంతో ప్రభుత్వ నిర్ణయంపై వారు మండిపడుతున్నారు. వైసీపీ ఇన్‌చార్జి నిర్ణయంతో విభేదించిన నియోజకవర్గంలోని పలువురు ముఖ్య నేతలు శనివారం దెందులూరు 'సిద్ధం' సభకు జనాన్ని తరలించేందుకు ఆసక్తి చూపకపోవడంతో బస్సులు ఖాళీగా వెనుతిరగాల్సి వచ్చింది. పీఏసీఎస్‌ల ఇన్‌చార్జిలను తప్పించడం వల్ల పార్టీకి మరింత నష్టం కలగవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికల బకాయిలు విడుదల చేయండి

- రెవెన్యూ ఉద్యోగుల ఆందోళన

విజయవాడ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల బకాయిలు విడుదల చేయాల్సిందిగా రెవెన్యూ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో షామియానాలు, సిబ్బందికి భోజనాలు తదితర అవసరాల కోసం రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు ఖర్చు చేయాల్సి వచ్చిందని, ఇప్పటి వరకు పూర్తిగా ఆ డబ్బులు చెల్లించలేదని వాపోయారు. ఆదివారం ఏపీ రెవెన్యూ భవన్‌లో జరిగిన ఏపీ రెవెన్యూ సర్వీసెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు రెవెన్యూ ఉద్యోగులు అగ్రనాయకత్వం ఎదుట ఏకరువు పెట్టారు. నాలుగున్నరేళ్లుగా విడతల వారీగా డబ్బులు చెల్లిస్తున్నా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో చెల్లింపులు జరగలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మళ్లీ ఎన్నికలు వచ్చాయని.. డబ్బులు ఖర్చు చేయలేమని చెప్పారు. ఎన్నికల ఖర్చు రూ. 1200 కోట్లు అవుతుందని ఎన్నికల కమిషన్ లెక్క తేల్చిందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ. 200 కోట్లను మాత్రమే విడుదల చేసిందని, దీనిని బట్టి చూస్తే ఆందోళన వ్యక్తమౌతోందని తెలిపింది. దాదాపుగా రూ.1000 కోట్లభారం రెవెన్యూ అధికారులు, ఉద్యోగుల మీదనే ముందుగా పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితులలో ఎన్నికల ఖర్చుకు డబ్బులు ముందుగా విడుదల చేసేలా చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. ఈవిషయాన్ని ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకు వెళ్లాలని పలువురు రెవెన్యూ నేతలు బొప్పరాజు దృష్టికి తీసుకువెళ్లారు.

ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రమేష్ కుమార్

ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె.రమేష్ నియమితులయ్యారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న చేబ్రోలు కృష్ణమూర్తికి డిప్యూటీ కలెక్టర్ పదోన్నతి వచ్చిన నేపథ్యంలో, సంఘ బాధ్యతల నుంచి తప్పుకోవడంతో ఏలూరు జిల్లాకు చెందిన రమేష్‌కుమార్‌ను నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా

- ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు నాగుల్‌మీరా

అజిత్‌సింగ్‌నగర్ : వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సీటు ఎస్సీలకు కేటాయించాలని లేని పక్షంలో ఇండిపెండెంట్‌గా పోటీచేస్తానని ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగూల్ మీరా పేర్కొన్నారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో కాలంగా నియోజకవర్గంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పోటీలో తమ గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో షేక్ సాజిద్ ఆలీ, కాలేషా, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా

కొండాలమ్మ సేవలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక



గుడ్లవల్లేరు : వేమవరం కొండలమ్మను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక ఆదివారం దర్శించుకున్నారు. తొలుత ఆమెకు ఆలయమర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం గోపి, కార్య నిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు స్వాగతం పలికారు. న్యాయమూర్తి అరుణసారికకు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు. ఆదివారం కొండాలమ్మను సుమారు 25వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఈవో సురేష్‌బాబు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	238
చికెన్ స్కిన్‌లెస్	248

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.38

మద్దతు ధర ఇచ్చేందుకు మిల్లు యాజమాన్యం నిరాకరణ

రైతుల ఆందోళన



మోపిదేవి : ఘంటసాల మండలంలోని కొడాలి గ్రామానికి చెందిన కౌలు రైతు బంటి 600 సంచుల్లో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో ఆన్‌లైన్ చేసి అందజేసిన ట్రక్ షీట్ ప్రకారం మోపిదేవి వార్పు వద్ద ఉన్న గీతా ట్రేడర్స్ రైసుమిల్లుకు తీసుకువచ్చారు. మిల్లు యాజమాన్యం ధాన్యం నాసిరకంగా ఉందని, ప్రభుత్వం నిర్దేశించిన ధర ఇవ్వలేమని తేల్చి చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో ఆన్‌లైన్ చేసిన అనంతరం ధాన్యానికి మద్దతు ధర చెల్లించి దిగుమతి చేసుకోవాల్సిందేనంటూ కొడాలి రైతులు మిల్లు వద్ద ఆందోళన చేపట్టారు. ఆన్‌లైన్ చేసిన ధాన్యానికి కేవలం రూ.1300 చెల్లించటమేమిటని రైతులు వారించారు. ఈ విషయాన్ని మిల్లు వద్ద కస్టోడియన్లుగా ఉన్న వీఆర్వోలు బొడ్డు శ్రీనివాసరావు, మత్తి గోపాలకృష్ణ ఉన్నతాధికారుల దృష్టికి తీసు కెళ్లారు. మొబైల్ టెక్నికల్ టీమ్ ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం ధర నిర్ణయించి కొనుగోలు చేసుకుంటామని చెప్పటంతో రైతులు ధాన్యాన్ని మిల్లు యజమానికి అప్పగించి వెళ్లారు.

వర్ల పల్లెబాట నేటి నుంచి



పామర్రు : గ్రామాల్లో ప్రజల కష్ట సుఖాలను తెలుసుకునేందుకు పామర్రు నియోజవర్గ టీడీపీ ఇన్‌చార్జి వర్ల కుమార్ రాజా సోమవారం నుంచి పల్లెబాట కార్యక్రమం ప్రారంభిస్తున్నారు. ఎన్టీఆర్ విగ్రహం, ప్రధాన కూడలిలో టీడీపీ, జనసేనపార్టీ జెండాలు, పార్టీ తోరణాలతో ఆదివారం ముస్తాబైంది. పల్లెబాటలో టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర కోరారు.



కోడూరులో టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న బుద్ధప్రసాద్



కోడూరులో టీడీపీ శ్రేణుల భారీ ర్యాలీ

జగన్‌రెడ్డిని సాగనంపే సమయమిదే : మండలి పిలుపు

కోడూరు, ఫిబ్రవరి 4 : ప్రజల హక్కులను కాలరాస్తూ, ప్రజాస్వామ్య విలువలను ధ్వంసం చేస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డిని సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కోడూరు తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టీడీపీ, జనసేన నాయకులు ఆయన ఘన స్వాగతం పలికారు. కోడూరు వంతెన సెంటర్ నుంచి ప్రధాన సెంటర్‌లో టీడీపీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వానికి ఓటు వేస్తే ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నట్లేనని మండలి అన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక చేసిన అభివృద్ధి ఏమిటో ప్రతి ఒక్క కార్యకర్త గమనించాలని, గత నాలుగున్నరేళ్లుగా పంట వేసుకోకపోతే ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. కోడూరు - అవనిగడ్డ ప్రధాన రహదారి నిర్మించిన తర్వాతే ఓటు అడుగుతానని చెప్పిన స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు నేడు కోడూరు మండల ప్రజలను ఏ విధంగా ఓటు అడుగుతారని ప్రశ్నించారు. రాష్ట్రాభివృద్ధి జనసేన - టీడీపీ ఉమ్మడి పొత్తుతోనే సాధ్యమవుతుందని తెలిపారు. మండలంలో టీడీపీ నాయకులు వ్యక్తిగత విభేదాలు పక్కన పెట్టి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలో వివిధ పార్టీలకు చెందిన 20 మంది యువకులు మండలి చేతులమీదుగా టీడీపీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, టీడీపీ, జనసేన నాయకులు కూరాకుల ప్రసాద్, పూతబోయిన శ్రీనివాసరావు, కొప్పనాతి సత్యనారాయణ, గుడిసేవ సూర్యనారాయణ, ఉల్లి శేషగిరిరావు, దామెర్ల నారాయణ, తోట లక్ష్మణరావు, దేవనబోయిన వెంకటేశ్వరరావు, తోట రాంబాబు, తోట సాంబయ్య, ఉప్పాల పోతురాజు, ఉప్పాల కోటేశ్వరరావు, కడవకొల్లు నాంచారయ్య, కొక్కిలిగడ్డ సముద్రాలు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, వేములపల్లి రాజేష్, వేములపల్లి శ్రీకృష్ణ, గోగినేని సోమశేఖరరావు, బండే నాగరాజు, అద్దంకి పాండురంగారావు, మల్లాది ప్రసాద్, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



మోపిదేవి : మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ఆదివారం ఆవిష్కరించారు. ఈ నెల 13వ తేదీ నుంచి 17వ తేదీ వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. 13వ తేదీ ఉదయం 11 గంటలకు స్వామివారిని పెండ్లి కుమారుడిని చేయుటతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 14వ తేదీ రాత్రి 7 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం, అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవం జరుగుతాయి. 15వ తేదీ రాత్రి 8 గంటలకు స్వామివారి రథోత్సవం, 16వ తేదీ వసంతోత్సవం, 17వ తేదీ ద్వాదశ ప్రదక్షిణలు, పుష్పశయాలంకృత పర్యంక సేవతో ముగుస్తాయి. ఆలయ ఈవో ఎన్.ఎస్.చక్రధరరావు, వైసీపీ నేత కడవకొల్లు నరసింహారావు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్టు పంపిణీ

అవనిగడ్డ రూరల్ : అవనిగడ్డలోని డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం తుంగల పల్లెమ్మ తల్లి క్రికెట్ జట్టుకు శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ క్రికెట్ కిట్టు బహూకరించారు. జట్టు నిర్వాహకులు గుండాబత్తిన మైథిల్, విస్సంశెట్టి గోపాల్, పంచాయతీ మాజీ పాలకవర్గ సభ్యులు డేగల రాఘవ, మోపిదేవి కోటేశ్వరరావు, ఆలపర్తి గోపి, సాయి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల చలో అసెంబ్లీ జయప్రదం చేయాలి

ఆకునూరు(ఉయ్యూరు), ఫిబ్రవరి 4 : గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14, 15 ఆర్థిక సంఘం నిధులు రూ. 8,629 కోట్లు దారిమళ్లించిన రాష్ట్రప్రభుత్వం తిరిగి సర్పంచుల ఖాతాల్లో జమచేయాలని, ఇతర డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ మంగళవారం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షుడు గోలి వసంతకుమార్ పిలుపునిచ్చారు. ఆకునూరులో ఆదివారం సర్పంచుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం సర్పంచులకు విధులు, నిధులు, అధికారాలు లేకుండా చేసి ఉత్సవ విగ్రహాల్లా నిలబెట్టిందని ఆరోపించారు. వైవీబీ రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో రాజకీయలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. సర్పంచులు సూరపనేని ప్రసాద్, షేక్‌జాన్‌బాషా, యెనిగళ్ల శిరీష తదితరులు పాల్గొన్నారు.



ఓపీఎస్ అమలు చేయాలి

చల్లపల్లి : జగన్మోహనరెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని అమలులోకి తేవాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.కనకారావు, జె.లెనిన్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం చల్లపల్లిలో యూటీఎఫ్ సమావేశం జరిగింది. ఓపీఎస్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కనకారావు, లెనిన్‌బాబు మాట్లాడుతూ, పాత పెన్షన్ సాధించేందుకు రాష్ట్ర కమిటీ రాజమండ్రి సదస్సుల్లో ప్రకటించిన కార్యాచరణను అమలుచేసేలా మండల, పట్టణశాఖల బాధ్యులు బాధ్యత తీసుకుని పనిచేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి నారంశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.శివ కోటేశ్వరరావు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

యువత సిద్ధం కావాలి

వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డిని తరిమికొట్టాలి..

- టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేశ్
- భవిష్యత్‌ను మార్చే సత్తా యువతకే ఉంది
- యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు
- జగన్‌పాలనలో అవినీతి రాజ్యం : కొనకళ్ల
- టీడీపీ వస్తేనే రాష్ట్ర భవిష్యత్ : యార్లగడ్డ
- గన్నవరంలో యువదళం బహిరంగ సభ
- వైసీపీ నుంచి భారీగా టీడీపీలోకి చేరికలు



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నేతలు



మాట్లాడుతున్న టీడీపీ అధికార ప్రతినిధి రాజేశ్

గన్నవరం, ఫిబ్రవరి 4 : దళితులను మోసం చేసిన జగన్‌రెడ్డిని తరిమికొట్టేందుకు యువత సిద్ధం కావాలని టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేశ్ పిలుపునిచ్చారు. కృష్ణా, గుంటూరు జిల్లాలను నాశనం చేసి భూములకు ధరలేకుండా చేశారని మండిపడ్డారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబుకు లక్ష్మణుడిలా యార్లగడ్డ వెంకట్రావు నిలబడ్డారని చెప్పారు. తెలుగు యువత ఆధ్వర్యంలో యువదళం బహిరంగసభ ఆదివారం గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జరిగింది. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొనరాజు సాయి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజేశ్ మాట్లాడుతూ, రాజధాని లేకుండా చేసిన జగన్‌రెడ్డికి జిల్లా ప్రజలు రాజకీయ సమాధి కట్టాలన్నారు. చంద్రబాబు అమరావతిని రాజధాని చేస్తే అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి మూడు రాజధానుల పేరుతో ఈ ప్రాంతాన్ని నాశనం చేశారన్నారు. వైసీపీని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలన్నారు. నిజాయితీ పరుడైన యార్లగడ్డ వెంకట్రావును 2024లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ, దేశ భవిష్యత్‌ను మార్చే సత్తా యువతకే ఉందన్నారు. జగన్ రెడ్డి యువతను నాశనం చేశారని.. భావితరాల భవిష్యత్ బాగుపడాలంటే చంద్రబాబును సీఎం, యార్లగడ్డను ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత విజయయాత్ర గన్నవరం నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలను అణచివేయాలనే కుట్రలు సరికాదన్నారు. లోకేశ్ పాదయాత్రను అడుగడుగునా అడ్డుకోవాలని చూసినప్పటికీ ప్రజాబలంతో విజయవంతం అయిందన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతదేనని చెప్పారు. నియోజకవర్గ ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, మహానుభావులు పాలించిన గన్నవరం నేడు పనికిమాలిన స్థితిలోకి రావటం బాధాకరమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అధికారంలోకి వచ్చిన 9 మాసల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. యువతను బలోపేతం చేయాలనే లక్ష్యంతోనే యువదళం బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు. యువత భవిష్యత్ బాగుండాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని, చంద్రబాబు సీఎం కావాలన్నారు. తొలుత చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి, నాయకులు పరుచూరి నరేశ్, కొలుసు రాము, నూతలపాటి నాగభూషణం, సజ్జా అజయ్, జాస్తి వెంకటేశ్వరరావు, బోడపాటి రవి, కోనేరు సందీప్, ఆరుమళ్ల కృష్ణారెడ్డి, బచ్చుల బోస్, దొంతు చిన్న, చిరుమామిళ్ల సూర్యం, గూడవల్లి నర్సయ్య, మూల్పూరి సాయి కళ్యాణి, మండవ లక్ష్మి, మేడేపల్లి రమాదేవి, ఆళ్ల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి తెలుగు యువత నాయకులు భారీ సంఖ్యలో సభకు తరలివచ్చారు. పసుపు జెండాలతో గన్నవరం పసుపుమయమైంది. సభ ప్రాంగణం వద్ద యువత జై చంద్రబాబు, జై యార్లగడ్డ అంటూ నినాదాలు చేశారు. సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ కేరింతలు కొట్టారు.

టీడీపీలో భారీగా చేరికలు

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు చేరారు. నియోజకవర్గ ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో అంబాపురం, దండగుంట్ల, కేసరపల్లి, జక్కులనెక్కలం, బూతిమిల్లిపాడు, కొయ్యూరు, గన్నవరం, బొమ్ములూరు, బీళ్లనపల్లి, తేలప్రోలు తదితర గ్రామాల నుంచి సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్‌లు ఆయాగ్రామాల నాయకులు టీడీపీలోకి వచ్చారు. వీరికి కొనకళ్ల నారాయణ, యార్లగడ్డ వెంకట్రావు పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు.



మంగళగిరికి వాహనాల్లో బయలుదేరిన జనసైనికులు



మోపిదేవిలో జెండా ఊపి ర్యాలీ ప్రారంభం

దివిసీమ నుంచి మంగళగిరికి జనసేన భారీ ర్యాలీ

కోడూరు : ఎంపీ బాలశౌరి జనసేన పార్టీలో చేరుతున్న సందర్భంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా బయలుదేరి మంగళగిరి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడుమర్రె గంగయ్య, కోట రాంబాబు, మేడా పిచ్చియ్య, కోట సుబ్బారావు, వై.దామోదర్‌రావు పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **అవనిగడ్డ రూరల్ :** బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరుతున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో అవనిగడ్డ జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ఆధ్వర్యంలో మంగళగిరి తరలి వెళ్లారు. **నాగాయలంక :** బాలశౌరికి మద్దతుగా నాగాయలంక మండలం నుంచి కార్లు, ద్విచక్ర వాహనాలలో కార్యకర్తలు అభిమానులు, జనసేన నేతలు భారీగా తరలివెళ్లారు. **పామర్రు :** పామర్రు నియోజ వర్గం నుంచి తాడిశెట్టి నరేష్ ఆధ్వర్యంలో 55 కార్ల ర్యాలీతో బాలశౌరికి మద్దతుగా మంగళగిరి తరలివెళ్లారు. ఐదు మండలాలకు చెందిన బాలశౌరి అభిమానులు, టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. **మోపిదేవి :** ఎంపీ వల్లభనేని బాలశౌరి ఆదివారం పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరుతున్న సందర్భంగా మండలం నుంచి భారీ సంఖ్యలో జనసైనికులు మంగళగిరి తరలివెళ్లారు. బాలశౌరితోపాటు మోపిదేవి మండలానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు కోసూరి శివాజీ, గోళ్ల శ్రీనివాసరావు, అడపా రాంబాబులు జనసేన పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. వార్పు టోల్ గేట్ వద్ద నుంచి అవనిగడ్డ నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి వచ్చిన 300 కార్ల ర్యాలీని మండల పార్టీ అధ్యక్షుడుపూషడపు రత్నగోపాల్, నియోజకవర్గ నాయకులు గుడివాక శేషుబాబు, గాజుల పోతురాజు, కోసూరు శివాజీలు జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి జనసేన పార్టీలో చేరిన సందర్భంగా మోపిదేవిలో జనసైనికులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. **మంటాడ(పమిడిముక్కల) :** వల్లభనేని బాలశౌరి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న సందర్భంగా జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ అధ్యక్షుడు సనకా కిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం మంటాడ నుంచి జనసేన పార్టీ శ్రేణులు కార్లు, మోటార్ సైకిళ్లపై మంగళగిరి పార్టీ కార్యాలయానికి ర్యాలీగా రలివెళ్లారు. మంటాడ సెంటర్ నుంచి భారీ ర్యాలీ వెళ్లగా, పార్టీ నాయకులు సనకా మేరుగ సురేశ్, పులి పరిశయ్య, ఉమ్మడిశెట్టి రాజేశ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

చోడవరంలో ఆగని ఇసుక దందా

- అనుచరులతో కలిసి అడ్డుకున్న బోడె



రీచ్‌లో రిజిస్టర్‌ను చూపిస్తున్న బోడె ప్రసాద్

పెనమలూరు, ఫిబ్రవరి4 : శుక్రవారం అర్ధరాత్రి పెనమలూరు మండలంలోని చోడవరం ఇసుక రీచ్‌లో జోగి అనుచరులు చేస్తున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకొన్న మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తిరిగి మళ్లీ ఇసుక దందాకు జోగి ముఠా తెరలేపిందన్న సమాచారంతో ఆదివారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో అక్రమ ఇసుక త్రవ్వకాలు జరిగే రీచ్‌కు టీడీపీ జనసేన కార్యకర్తలతో వెళ్లారు. అక్కడ రాత్రయినా ఇసుక రీచ్‌లో భారీగా టిప్పర్లకు లోడింగ్ చేస్తున్న విషయాన్ని గమనించిన బోడె ప్రసాద్ ఇసుక టిప్పర్లను అడ్డుకున్నారు. ఇసుక అక్రమ రవాణాలకు ఎవరు అనుమతులు ఇచ్చారని అక్కడ ఉన్న జోగి అనుచరులు మనోహర్, గౌతమ్, ప్రసాద్‌లను ప్రశ్నించారు. తాము జేసీకేసీ సంస్థ తరపున క్వారీయింగ్ చేస్తున్నామంటూ సమాధానం ఇవ్వడంతో జేసీకేసీ సంస్థకు అనుమతుల పత్రం చూపించి క్వారీయింగ్ చేసుకోండని అక్కడే భైఠాయించారు. వాళ్ల అనుమతులు చూపించడానికి నీళ్ల నమలడంతో వారి వద్ద ఉన్న రిజిష్టర్లను పరిశీలించారు. రిజిస్టర్లలో ఎమ్మెల్యే వాహనాలకు లోడింగ్ అన్న పదాలను గమనించిన బోడె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి అక్కడి నుండే పోలీసు, రెవెన్యూ అధికారులకు ఫోన్లు చేశారు. వారు స్పందించకపోవడంతో అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవాల్సిన అధికారులు కనీసంఇసుక వాహనాలను కూడా ఆపడానికి సాహసించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక రీచ్‌లో బోడె మాట్లాడుతూ జేసీకేసీ అనే బోగస్ సంస్థ పేరు చెప్పి జోగి రమేష్ తన ముఠాతో అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నాడని, అసలు జేసీకేసీ సంస్థే ఉంటే అనుమతుల పత్రాలు తమకు చూపించేందుకు అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. అనుమతులు ఉన్నప్పుడు మమ్మల్ని చూసి జోగి అనుచరులు పారిపోవాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏక్వారీకి ఎటువంటి అనుమతులూ లేవన్నారు. ఉదయం, సాయంత్రం, అర్ధరాత్రి అపరాత్రి తేడాలేకుండా ఇసుకను దోచుకుంటున్న జోగి రమేష్ అక్రమ మైనింగ్‌ను ప్రజల్లోకి తీసుకెళతానని పేర్కొన్నారు. అక్ర ఇసుక రీచ్‌లో ఎమ్మెల్యే పేరుతో వాహనాలు, రిజిస్టర్ల ద్వారా జోగి అక్రమ దందాలు బయటపడ్డాయని పేర్కొన్నారు.

గోమాతకు సీమంతం



చల్లపల్లి : లక్ష్మీపురం పంచాయతీ చింతలమడ గ్రామంలో ఆదివారం గోమాతకు సీమంతం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన బోనం నాగేశ్వరరావు కుమారులు వరప్రసాద్, కృష్ణారావు కుటుంబ సభ్యులు గోమాతకు సీమంతం నిర్వహించారు. గ్రామ ప్రముఖులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోమాతకు పూజలు చేసి, పసుపు, కుంకుమ సమర్పించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	238
చికెన్ స్కిన్‌లెస్	248

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.38

టీడీపీ మహాశక్తితోనే మహిళల సంక్షేమం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఫిబ్రవరి 4 : టీడీపీ ఆవిర్భావం నుంచి మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని, రాష్ట్రంలో మహిళా సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికల్యాణి అన్నారు. వేలేరులో ఆదివారం తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి వేములపల్లి శ్రీవాసరావు పర్యవేక్షణలో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా వల్లూరి రాణి, తాణంకి రాణిలతో పాటు 21మందితో కూడిన తెలుగు మహిళ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కారె విజయనిర్మల, కమ్మ కుసుమ కుమారి, బాణావతుల రాణి, లంకపల్లి కృపా రాణి, అవిర్నేని లలితకుమారి, అంగడాల బసమ్మ, పార్వతి, కేదా రేశ్వరి, కుమారి, విజయలక్ష్మి, వస్త్రేరుజ్యోతి, నూర్జహాన్, భాను, అవిర్నేని శ్రీవల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు.

నగరంలో ట్రాఫిక్ అవస్థలు

- రోడ్లపైకి చొచ్చుకు వస్తున్న చిరువ్యాపారులు
- ప్రధాన రోడ్డుపైకి వస్తున్న చెరుకు బండ్లు
- నడిరోడ్డుపై నిలిపేస్తున్న ఆటోలు
- పట్టనట్టు వ్యవహరిస్తున్న పోలీసులు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు




ఉయ్యూరులో ప్రధాన రహదారి మీదుగా వెళ్తున్న చెరుకు బండ్లు.. ప్రధాన సెంటర్‌లో ట్రాఫిక్

ఉయ్యూరు, ఫిబ్రవరి 4 : ఉయ్యూరు నగర పంచాయతీలో ట్రాఫిక్ సమస్య నానాటికి జఠిల మవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన రహదారి మీదుగా కేసీపీ చక్కెర కర్మాగారానికి చెరుకు బండ్లు, రోడ్డు మధ్యలో నిలుపుతున్న ఆటోలు, ఫుట్‌పాత్ దాటి రోడ్డుపైకి చొచ్చుకు వచ్చిన బడ్డీలు, తోపుడు బండ్లపై వ్యాపారాలు చేసే వారితో ప్రధాన రహదారులతో పాటు పాత స్టేట్ బ్యాంక్ రోడ్డు, కాటూరురోడ్డు, శివాలయం రోడ్డులో ద్విచక్రవాహనం సైతం వెళ్లేందుకు వీలులేని పరిస్థితులు నెలకొన్నాయి. గండిగుంటవైపు నుంచి కేసీపీ కర్మాగారానికి చెరుకు లోడుతో వచ్చే ఎడ్లబండ్లు హైవే పక్క సర్వీసు రోడ్డు మీ దుగా వెళ్లకుండా పట్టణంలో ప్రధాన రోడ్డు నుంచి వస్తున్న నేపథ్యంలో వెనుక వచ్చే వాహనాలు తప్పుకునే మార్గం లేక ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుంది. ప్రధాన సెంటర్ సర్కిల్ నుంచి బస్‌స్టాండ్ వైపు వెళ్లేదారిలో పామర్రు, వీరంకిలాకు వైపు వెళ్లే ఆటోలు ఎక్కడ పడితే అక్కడ నిలిపి ప్రయాణికుల కోసం వేచి చూస్తూ ట్రాఫిక్ ఇబ్బంది కల్పిస్తున్నారు. బస్టాండ్ సెంటర్‌లో ఇన్‌గేట్ ఎదురుగా రోడ్డు మధ్యలో రెండు మూడు వరుసల్లో ఆటోలు నిలుపుతున్నారు. దీంతో బస్‌స్టాండ్ లోపలికి వెళ్లే బస్సులు, తోట్లవల్లూరు వైపు నుంచి కేసీపీ కర్మాగారానికి వచ్చే చెరుకు బండ్లు, ట్రాక్టర్లు, ఇసుకలోడుతో వచ్చే టిప్పర్లతో ట్రాఫిక్ నిలిచిపోతుంది. విజయవాడ బస్టాప్ వద్ద బస్సులు నిలిపేందుకు ఖాళీ లేకుండా ఆటోలు, ద్విచక్రవా హనాలు, తోపుడు బండ్లు నిలపడం వల్ల ప్రధాన సెంటర్‌లో శివాలయం రోడ్డువరకు బస్సులు ఆపుతున్నారు. దీంతో అటువైపునుంచి వచ్చే వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ట్రాఫిక్ నియంత్రించాల్సిన పోలీసులు పట్టనట్టు వ్యవహరించటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దొంగల ముఠాల వైసీపీ: బోడె

ఉయ్యూరు, ఫిబ్రవరి 4 : రాష్ట్రంలో ప్రజా సంపదను దోచుకుంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు దొంగల ముఠాల తయారయ్యారని టీడీపీ పెనమలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆరోపించారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉయ్యూరు 19వ వార్డులో పర్యటించి మినీ మేనిఫెస్టోలో చంద్రబాబునాయుడు ప్రకటించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరించారు. పార్టీ నాయకులు గజమాలతో ఎదురేగి పుష్పవర్షం కురిపించగా మహిళలు హారతులిచ్చి నుదుట కుంకుమ దిద్దారు. వార్డు మాజీ కౌన్సిలర్ జరీనా బేగం, రఫీ, కరీమ్, మాజీ చైర్మన్లు జంపాన పూర్ణచంద్రరావు, ఖుద్దూస్, పార్టీ నాయకులు వాసు, అజ్మతుల్లా, జయదేవ్, నరేశ్, అర్జునరావు, అంజిబాబు, అప్పలనాయుడు, కౌన్సిలర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యూరు 19వ వార్డులో టీడీపీ మేనిఫెస్టోను ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : హేమ



కోలవెన్నులో బోడె సతీమణి హేమ ప్రచారం

కంకిపాడు : రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సతీమణి హేమ అన్నారు.మండలంలోని కోలవెన్నులో ఆదివారం నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే రాష్ట్రాభివృద్ధి జరగాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఒక్క చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలపై మోయలేని భారాలను వైసీపీ ప్రభుత్వం మోపిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తుమ్మపల్లి హరికృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు తుమ్మల జగదీష్, పులి శ్రీనివాసరావు, గోగినేని వెంకట రమణ, కొండా నాగేశ్వరరావు, కల్యాణి, షేక్ బాజి, సత్యనారాయణ, ఇమ్మానుయేలు, వెంకటర మణ, కంచర్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

- తెన్నేరులో ఆదివారం నిర్వహించిన బాబూ ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కార్యక్ర మంలో బోడె వెంకట్‌రామ్, యార్లగడ్డ రాజాబాబు, కుటుంబరావు, నాని, లంకా నాగ బాబు, శివశంకర్, ప్రతాప్, యలమంద, సూరిబాబు, దండమూడి లక్ష్మీ, ఎల్. రామకోటయ్య, మధు సూదనరావు, చిలకలపూడి సత్యనా రాయణ, గంగాధర్ పాల్గొన్నారు.

వైసీపీకి అభ్యర్థులు కరువు..

పెనమలూరు : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి పోటీచేసేందుకు అభ్యర్థులు కరువయ్యారని టీడీపీ నాయకులు దేవినేని గౌతమ్ స్మిత దంప తులు, టీడీపీ తాడిగడప కార్యదర్శి మొక్కపాటి శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. ఆదివారం తాడిగడప మునిసిపాలిటీ శ్రీనివాసనగర్ కట్ట, యనమలకుదురు 53, 54 డివిజన్లలో జరిగిన బాబుష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాల్లో వారు పాల్గొని స్థానికులతో మాట్లాడారు. సైకో జగన్ ప్రవర్తనతో విసిగి వేసారిన పార్టీ నాయకులు ఒక్కొక్కరూ ఫోన్లు ఆపేసి అజ్ఞాతంలోకి వెళ్లడాన్ని బట్టి ఆ పార్టీ దుస్థితి తేటతెల్లమవుతోందన్నారు. నాలుగున్నరేళ్లుగా నిరుద్యోగులను పట్టించుకోని జగన్ ఎన్నికల వేళ డీఎస్సీ పేరుతో నాటకాలకు తెర తీశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర అభివృద్ధి ప్రదాత చంద్రబాబును తిరిగి ఎన్నుకొని తమ భవిష్యత్తును తిరిగి రాసుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బిచాలి, సుబ్బు, జీవన్, సాయి, గౌతమ్, పవన్ పాల్గొన్నారు.



తాడిగడపలో దేవినేని గౌతమ్ స్మిత దంపతులు

కేన్సర్‌పై అవగాహన ర్యాలీ



వంద అడుగుల రోడ్డులో వీఆర్ సిద్ధార్థ విద్యార్థుల ర్యాలీ

పెనమలూరు, ఫిబ్రవరి 4 : ప్రపంచ కేన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం వలంటీర్లు వందడుగుల రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. శరీరంలో మార్పులను గమనించాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని, రోజూ వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొల్లా నరేంద్ర పర్యవేక్షించారు.

గన్నవరం : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌లో అందరూ భాగస్వామ్యం కావాలని గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ చిప్పాడ చంద్రశేఖర్‌రావు అన్నారు. ప్రపంచ కేన్సర్ డే సందర్భంగా ఆదివారం గుడ్ మార్నింగ్ వాకర్స్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ ఆదివారం నిర్వహించారు. డాక్టర్ చంద్రశేఖరరావు మాట్లాడుతూ, రేపటి కొత్త ప్రపంచం చూడాలంటే నేడు ఆరోగ్యంగా ఉండాలన్నారు. డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ, సమాజంలో నివసించే వారి అలవాట్లను బట్టి మనిషి సంపూర్ణ ఆరోగ్యం ముడిపడి ఉంటుందన్నారు. శ్రీనివాసరావు, విక్టర్‌బాబు, సుబ్బారావు, సత్యనారాయణ, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ జంక్షన్ నుంచి కార్లలో ర్యాలీగా వెళ్తున్న జనసేన నేతలు

మంగళగిరి తరలిన జనసైనికులు

హనుమాన్‌జంక్షన్, ఫిబ్రవరి 4 : ఎంపీ బాలశౌరి వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరడం అభినందనీయమని జనసేన గన్నవరం సమన్వయకర్త చలమలశెట్టి రమేష్‌బాబు అన్నారు. ఎంపీ బాలశౌరి ఆదివారం మంగళగిరిలో జనసేన పార్టీలో చేరుతున్న సందర్భంగా ఆయనకు సంఘీభావం తెలియజేస్తూ ఆదివారం రమేష్‌బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు మంగళగిరి తరలివెళ్లారు. జంక్షన్ నుంచి బయలు దేరిన వాహనాలకు ఆయన జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడబోతుందన్నారు. వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరుతున్న ఎంపీ బాలశౌరికి సాదర స్వాగతం పలుకుతున్నామన్నారు. సంఘీభావంగా నియోజకవర్గం నుంచి 70 కార్లుతో ర్యాలీగా వెళ్లి సంఘీభావం తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు వడ్డి శివనాగేశ్వరరావు, నాయకులు అహమ్మద్, సుంకర అర్జున్, వడ్డి అశోక్, గుంటుపల్లి హర్ష, సముద్రాల రామయ్య, పలువురు వీరమహిళలు పాల్గొన్నారు.

ఉయ్యూరు : మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న సందర్భంగా స్వాగతం పలికేందుకు ఆదివారం ఉయ్యూరు నుంచి జనసేన పార్టీ శ్రేణులు కార్లు, మోటార్ సైకిళ్లపై మంగళగిరి పార్టీ కార్యాలయానికి తరలి వెళ్లారు. వీరమ్మ ఆలయ వద్దనుంచి భారీ ర్యాలీగా వాహనాలపై సందడిగా బయలుదేరి వెళ్లారు. పార్టీ నాయకులు జరుగు ఆదినారాయణ, బొప్పన శివప్రసాద్, చినకోటయ్య, కార్తికేయ, ఓంకార్, తాడివాక మహాలక్ష్మి, పార్టీ శ్రేణులు మంగళగిరి తరలారు.



ఉయ్యూరు నుంచి..

అనుమోలు సేవలు ఆదర్శనీయం

పెనమలూరు, ఫిబ్రవరి 4 : ప్రతినెలా వందల సంఖ్యలో స్థానికులకు వైద్య సేవలందిస్తున్న అనుమోలు చారిటబుల్ ట్రస్టు సేవలు ఆదర్శనీయమని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పోరంకి టీడీపీ కార్యాలయంలో క్యాపిటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్యశిబిరంలో పాల్గొని మాట్లాడారు. ట్రస్టు చైర్మన్ అనుమోలు ప్రభాకరరావును ప్రత్యేకంగా అభినందించారు. 250మంది స్థానికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి డీవీ సుబ్బారావు, కోలా శివ శంకరప్రసాద్, కంచర్ల రాధాకృష్ణ, చనుమోలు శ్రీనివాస్, షేక్ అన్వర్, గూడవల్లి కుందన, చింతా బాబి, బొంగరాల అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

కానూరులో 11న బాడీబిల్డింగ్ పోటీలు

పెనమలూరు, ఫిబ్రవరి 4 : కానూరులో ఈ నెల 11న ఉమ్మడి కృష్ణాజిల్లాల పరిధిలోని క్రీడాకారులకు టీఏబీబీఏ సహకారంతో బాడీబిల్డింగ్ పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈదా రాజేష్ తెలిపారు. 150 మంది క్రీడాకారులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఇతర వివరాలకు 8686771358, 9985182645 నంబర్లను సంప్రదించాలని కోరారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గన్నవరం,ఫిబ్రవరి 4 : మండలంలోని వీరపనేని గూడెం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వై. యశోద లక్ష్మీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి, ఇంటర్మీడియట్‌లో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం నాలుగు, 10 తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. మార్చి 10వ తేదీ ఉదయం 10 నుంచి 12 గంటల వరకూ ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇతర వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

పెళ్లికానుక అందజేత



రాజ్యలక్ష్మికి పెళ్లికానుక అందజేస్తున్న టీడీపీ నేతలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఫిబ్రవరి 4 : టీడీపీ ఆవిర్భావం నుంచి మహిళలకు అండగా నిలుస్తుందని టీడీపీ నాయకులు కొండేటి నాగరాజు అన్నారు. బండారుగూడెంకు చెందిన పుల్లెల్లి రాజ్యలక్ష్మి కల్యాణం సందర్భంగా టీడీపీ గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు మంజూరు చేసిన 10వేల రూపాయల పెళ్లికానుకను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నువ్వుల జయరాజు, బీసీ సెల్ అధ్యక్షుడు రాజులపాటి నాగరాజు పాల్గొన్నారు.

పండ్లు, రొట్టెలు పంపిణీ



పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న నర్రా సుధారాణి

ఉయ్యూరు, ఫిబ్రవరి 4 : కాటూరుకు చెందిన మహిళా సంఘం దివంగత నాయకురాలు నాగళ్ల రాజేశ్వరమ్మ కుమార్తె ప్రముఖ వైద్యురాలు జ్యోతి సంస్మరణార్థం ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆదివారం పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నర్రా సుధారాణి, అన్నే రాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైద్యురాలు, సంఘ సేవకురాలిగా జ్యోతి చేసిన సేవలు ఎనలేనివన్నారు. ఆమె తల్లిదండ్రుల పేరిట ఉయ్యూరులో నాగళ్ల రాజేశ్వరమ్మ, జానకిరామయ్య విజ్ఞాన కేంద్రం నిర్మించి ఎందరికో సేవలందిస్తూ తరుణంలో ఆమె మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. క్లబ్ సభ్యులు సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

మానవత భవనానికి విరాళం

హనుమాన్‌జంక్షన్, ఫిబ్రవరి 4 : మానవత నూతన భవన నిర్మాణానికి విజయవాడకు చెందిన దాత అల్లం దుర్గారావు రూ. 33వేలు విరాళాన్ని అంద జేశారు. ఆదివారం మానవత కార్యాలయాన్ని ఆయన సందర్శించి మానవత నిర్వహిస్తున్న సేవా కార్యక్ర మాలను అభినందించి తన వంతు సాయంగా విరాళాన్ని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మారుబోయిన కోటేశ్వరరావు చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత జంక్షన్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కూరెళ్ల సుబాచారి, కార్యదర్శి కళ్లేపల్లి నారాయణరావు, సభ్యులు వడ్డి రాజేశ్వరరావు, వేగిరెడ్డి సూర్యనారాయణ, గంటా సత్యనారాయణ, ఇందిరాదేవి, కొట్నాని పాల్గొన్నారు.



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సీఐ రామారావు

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి: సీఐ

పెనమలూరు, ఫిబ్రవరి 4 : అనుకోని పరిస్థితుల్లో కేసుల్లో ఇరుక్కొని రౌడీషీట్లు కలిగి ఉన్న యువకులు సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని పెనమలూరు సీఐ టీవీవీ రామారావు హితవు పలికారు. ఆదివారం పోలీసుస్టేషన్లో రౌడీషీటర్లతో ఆయన మాట్లాడుతూ సత్ప్రవర్తనతో మెలిగే రౌడీషీటర్లపై ఉన్న కేసులు ఎత్తివేసేందుకు పోలీసు యంత్రాంగం సదా సిద్ధంగా ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల వేళ రౌడీషీటర్లు ఎటువంటి కార్యకలాపాల్లో పాల్గొకూడదని సూచించారు.

పేదలకు సేవ చేయడం అభినందనీయం



మద్దూరులో వృద్ధ దంపతులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న దేవినేని రాజా

కంకిపాడు, ఫిబ్రవరి 4 : ప్రొఫెసర్‌గా, లయన్స్ క్లబ్ ప్రతినిధిగా, టీడీపీ నాయకుడిగా రావి సురేష్‌బాబు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మాజీ ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. మండలంలోని మద్దూరుకు చెందిన వృద్ధ కుటుంబం పక్షవాతంతో బాధపడుతోంది. ఆదివారం రావి సురేష్‌బాబు ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులు, ఆర్థికసాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ, తన విధులు నిర్వహించుకుంటూనే వేల సంఖ్యలో మొక్కలు నాటడం, పేదలకు నిత్యావసరాలు పంపిణీ, ఆర్థిక సాయం చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం రావి సురేష్‌బాబుకే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



మన పామర్రు వర్ల
ది.05-02-2024 నుండి ప్రారంభం..
పల్లె బాట
మీ సేవకుడిగా ఉంటా.. ఆశీర్వదించండి...
వర్ల కుమార్ రాజా
B.Tech.,MIT (AUS)
పామర్రు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్
వీరపనేని శివరాం గారు
తోట్లవల్లూరు మండల అధ్యక్షులు
లుక్కా రేణుకారావు గారు
తోట్లవల్లూరు మండల ప్రధాన కార్యదర్శి
రాజులపాటి శ్రీనివాసరావు గారు
పమిడిముక్కల మండల అధ్యక్షులు
కొల్లూరి బాబ్జి గారు
పమిడిముక్కల మండల ప్రధాన కార్యదర్శి
చలసాని రమేష్ గారు
పెదపారుపూడి మండల అధ్యక్షులు
మసిముక్కు రాంబాబు గారు
పెదపారుపూడి మండల ప్రధాన కార్యదర్శి
కుదరవల్లి ప్రవీణ్ గారు
పామర్రు మండల అధ్యక్షులు
ఈడే నాని గారు
పామర్రు మండల ప్రధాన కార్యదర్శి
లింగమనేని రామలింగేశ్వరరావు గారు
మొవ్వ మండల అధ్యక్షులు
వీరంకి తులసీదాస్ గారు
మొవ్వ మండల ప్రధాన కార్యదర్శి

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	238
చికెన్ స్కిన్‌లెస్	248

నెక్ కోడిగుడ్డు ధర
విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.38

కొండాలమ్మ సేవలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక



గుడ్లవల్లేరు : వేమవరం కొండలమ్మను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక ఆదివారం దర్శించుకున్నారు. తొలుత ఆమెకు ఆలయమర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం గోపి, కార్య నిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు స్వాగతం పలికారు. న్యాయమూర్తి అరుణసారికకు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు. ఆదివారం కొండాలమ్మను సుమారు 25వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఈవో సురేష్‌బాబు తెలిపారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పినిశెట్టి చాయాదేవి, ర్యాలీకి అగ్రభాగాన బండి రామకృష్ణ

బండి రామకృష్ణ ఆధ్వర్యంలో
మంగళగిరికి భారీ ర్యాలీ

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 4 : ఎంపీ వల్లభనేని బాలశౌరి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరుతున్న సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రం మచిలీపట్నం నుంచి మంగళగిరికి జనసేన నాయకులు, జనసేన పార్టీలో చేరే వైసీపీ నాయకులు, పవన్ అభిమానులు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. మచిలీపట్నం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు వాహనాలపై భారీగా తరలివెళ్లారు. ఈ ర్యాలీని జనసేన కార్పొరేటర్ పినిశెట్టి చాయాదేవి జెండా ఊపి ప్రారంభించారు. జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు, మాజీ కౌన్సిలర్ కొట్టి వెంకట్రావు, కొరియర్ శ్రీను, వంపుగడల చౌదరిలతో పాటు వైసీపీ నుంచి జనసేనలోకి వచ్చిన మాదివాడ రాము, మాజీ కౌన్సిలర్ కోసూరు నాంచారయ్య, యర్రంశెట్టి నాని తదితరులు ఉన్నారు.



గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము సమక్షంలో టీడీపీలో చేరుతున్న వైసీపీ కార్యకర్తలు



సంగమూడి దళితవాడలో బాబు ష్యూరిటీ కార్యక్రమంలో పాల్గొన్న కాగిత కృష్ణప్రసాద్

జగన్‌రెడ్డిని ఇంటికి పంపించేందుకు సిద్ధం

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 4 : జగన్‌రెడ్డిని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసీపీ దురాగతాలకు ప్రజాకోర్టులో శిక్ష పడే సమయం ఆసన్నమైందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో స్థాపించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి చంద్రబాబు పాలన సాగించారన్నారు. మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఎన్నికలకు సిద్ధంగా ఉన్నానని చెప్పారని, అదేవిధంగా ప్రజలు ఆయన్ను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ కార్పొరేటర్లు చిత్తజల్లు నాగరాము, దింటకుర్తి సుధాకర్, దేవరపల్లి అనిత, నగర అధ్యక్షుడు ఎండి ఇలియాస్ పాషా, కార్యదర్శి పిప్పళ్ల కాంతారావు, నాయకులు పివి ఫణికుమార్, గండికోట అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే టీడీపీకి బలం : దింట్యాల

గుడివాడ : తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, వారి సమిష్టి కృషితోనే విజయం సాధ్యమని పట్టణ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు. శనివారం రాత్రి 18 వార్డులో వార్డు అధ్యక్షుడు అల్లాడ శ్రీనివాసరావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి వెనిగండ్ల రామును గెలిపించాలన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, నాయకులు గొర్ల సత్యనారాయణ, సూరాబత్తుల సాంబశివరావు, చుక్కా సత్యనారాయణ, తేలు శ్రీను, సిరిపల్లి బుజ్జి, కరణం కుమార్, మానం రమేష్, పిల్లి నాగేశ్వరరావు, పిల్లి శ్రీనివాసరావు, బండి శ్రీను, అల్లంపల్లి నాగరాజు, జక్కంపూడి శంకర్, అల్లాడ శంకరరావు, అల్లాడ భాస్కరరావు, గార్లంకి పద్మ, రమాదేవి పాల్గొన్నారు.

వెనిగండ్ల సమక్షంలో టీడీపీలో చేరిక

గుడివాడ : వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనకు విసిగిపోయిన ప్రజలు జగన్‌రెడ్డిని ఇంటింటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వెనిగండ్ల రాము అన్నారు. 17వ వార్డుకు చెందిన వైసీపీ కార్యకర్తలు, మైనార్టీలు, బీసీ ఆదివారం రాజేంద్రనగర్‌లోని వెనిగండ్ల స్వగృహంలో టీడీపీలో చేరారు. తొలుత వెనిగండ్ల ముస్లిం మైనార్టీలు సత్కరించారు. తనపై నమ్మకంతో మద్దతు తెలుపుతున్న నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తానన్నారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీ, బత్తిన భద్రాచలం, శొంఠి అయ్యప్ప, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

తాగునీటికి కటకటే : కాగిత ధ్వజం

కృత్తివెన్ను : ప్రజలకు కనీసం తాగునీరు కూడ అందించలేని ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్పాలని టీడీపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం శీతనపల్లి పంచాయతీ అడ్డపర్ర, చినగట్టు, సంగమూడి దళితవాడ, సంగమూడి, శీతనపల్లి, శీతనపల్లి దళితవాడ, ఒంటిల్లు తదితర గ్రామాల్లో ఆదివారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో ప్రజల కోసం పాటుపడే, నిజమైన అభివృద్ధి చేసే టీడీపీ, జనసేన పార్టీలను గెలిపించాలని కాగిత కోరారు. తీరప్రాంత మండలంలో వేసవి రాకముందే కాలువలు అడుగంటి, మంచినీటి చెరువులు ఎండిపోయి నీటి కోసం ప్రజలు తిప్పలు పడే పరిస్థితిని వైసీపీ ప్రభుత్వం తెచ్చిందని దుయ్యబట్టారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఒడుగు తులసీరావు, నెక్కంటి భాస్కరరావు, కూనసాని శ్రీనివాసరావు, కూనసాని అశోక్, బస్వాని బంగార్రాజు, కూనసాని చిన్న, యాదంరెడ్డి కొండ, నాగిడి చెన్నకేశవరావు, బొర్రా ఏడుకొండలు, వలవల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

నందిగంలో టీడీపీలో చేరిక

పెడన రూరల్ : వైసీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైందని, దాన్ని చక్కదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పెడన నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. చంద్రబాబు పాలనతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపథంలో పయనిస్తుందని, టీడీ గెలిపించేందుకు మేముసైతం అంటూ నందిగం గ్రామంలో పామర్తి శ్రీనివాస్(చిన్ని)అనుచరులతో కలసి టీడీపీలో చేరారు. కృష్ణప్రసాద్ వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, శలపాటి ప్రసాద్, శీరం ప్రాద్, పామర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విమనేష్ ఆధ్వర్యంలో చండీహోమం

మచిలీపట్నం టౌన్ : బందరు మండలం గోపువానిపాలెంలో జరుగుతున్న చండీ హోమాన్ని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, బందరురూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు కుంచె నాని, టీడీపీ తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, వాలిశెట్టి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని, ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ తెలుగుయువత నాయకులు వాలిశెట్టి విమనేష్ చండీ యాగాన్ని నిర్వహిస్తున్నారు.



భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని
కళ్లకు గంతలు కట్టుకుని న్యాయవాదుల నిరసన

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 4 : వైసీపీ ప్రభుత్వం తీసుకుని వచ్చిన భూహక్కు చట్టానికి వ్యతిరేకంగా ఆదివారం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు వినూత్న రీతిలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శనలో సంఘ అధ్యక్షుడు తుంగల హరిబాబు మాట్లాడుతూ, వైసీపీ పాలకులు అధికార మదంతో ప్రజల హక్కులను కాలరాసే విధంగా చట్టాన్ని బలవంతంగా ప్రజలపై రుద్దారన్నారు. న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి కొట్టె రఘురాం మాట్లాడుతూ, కళ్లుండీ చూడలేని గుడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేలాగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. గుమాస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి పి.వి. ఫణికుమార్‌మాట్లాడుతూ, భూ హక్కు చట్టంలోని లోపాలను ప్రజలకు వివరించి ఉద్యమాన్ని ఉధృతం చేయాలన్నారు. న్యాయవాదులు డి.పోతురాజు, యండి మస్తాన్, తిరుమాని సత్యనారాయణ, లంకే వెంకటేశ్వరరావు, జీవీఎల్ నరసింహారావు, నారగాని మహేశ్వరరావు, బొల్లా రాంబాబు, మెండు సురేష్ పాల్గొన్నారు.

అప్సా జిల్లా అధ్యక్షుడిగా గౌరీప్రసాద్



పెడన : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) జిల్లా అధ్యక్షుడిగా విశ్వభారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ అనుముకొండ గౌరీప్రసాద్ ఎన్నికయ్యారు. మచిలీపట్నంలోని ఇకె బాలభాను విద్యాలయంలో ఆదివారం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో గౌరీప్రసాద్‌ను కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరీప్రసాద్‌ను అసోసియేషన్ రాష్ట్రకమిటీ సభ్యులు వి. సుందరరాం, కొమరగిరి చంద్రశేఖర్, కెఎ జాన్ తదితరులు అభినందించారు.

అన్న క్యాంటీన్‌ను పునరుద్ధరిస్తాం



పేదలకు అన్నదానం చేస్తున్న తెలుగు యువత ఉపాధ్యక్షుడు హసీంబేగ్

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 4 : తెలుగుదేశం, జనసేన పార్టీ అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్‌ను పునరుద్ధరిస్తామని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు హసీంబేగ్ అన్నారు. కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బస్టాండ్‌సెంటర్, బేబీ సెంటర్ వద్ద పేదలకు హసీంబేగ్ ఆధ్వర్యంలో భోజనాలు పంపిణీ చేశారు. హసీంబేగ్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా భోజనాలు అందించడం జరిగిందన్నారు. వేసవిలో అంబలి పంపిణీ చేశారని, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, కొల్లు నీలిమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమం లో పలువురు పాలుపంచుకుంటున్నారన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ, సిరారుద్దీన్, శ్రీనివాస్, మోటమర్రి బాబాప్రసాద్, ఇలియాస్ పాషా, పిప్పళ్ళ వెంకన్న, మోకా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆడ్వాణీ భారతరత్న హర్షణీయం : వేమూరి

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 4 : భారత దేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న మాజీ ఉపప్రధాని, బీజేపీ సీనియర్ నేత లాల్‌కృష్ణ ఆడ్వాణీకి ప్రకటించడం హర్షణీయమని బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షు డు వేమూరి రామకృష్ణారావు అన్నారు. శిడింబి అగ్రహారంలోని బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో రామకృష్ణారావు మాట్లాడారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం రథయాత్ర చేపట్టి యావత్ భారతదేశం మొత్తాన్ని ఏకం చేసిన వ్యక్తిగా ఆడ్వాణీ చరిత్రలో నిలిచారన్నారు. ఆడ్వాణీకి భారతరత్న ఇవ్వడం గర్వకారణమన్నారు. ఎన్టీ రామారావు, పి.వి. నరసింహారావు లకు కూడా భారతరత్న ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి వింజమూరి శివరాం, మోపర్తి సుబ్రహ్మణ్యం, పివి ఫణికుమార్, రామకృష్ణశాస్త్రి, నాగసాయిశర్మ తదితరులు పాల్గొన్నారు. అద్వానీకి భారతరత్న ప్రకటించడం పట్ల బీజేపీ నాయకులు పంతం గజేంద్ర, సోడిశెట్టి బాలాజీ, ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఆడుదాం ఆంధ్రా ఖో-ఖో విజేత గుడివాడ జట్లు



గుడివాడ : ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి ఖో-ఖో పోటీల్లో బాలుర, బాలికల విభాగంలో గుడివాడ ఎస్.పి.ఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థుల జట్లు విజేతలుగా నిలిచాయి. మున్సిపల్ కార్యాలయంలో మిషనర్ బాలసుబ్రహ్మణ్యం చేతుల మీదగా ఆయా జట్ల సభ్యులు బహుమతులు అందుకున్నారు. విజేతలుగా నిలిచిన ఇరు జట్లకు రూ.60 వేల చొప్పున నగదు పురస్కారాలు కూడా లభించాయి. ఖో-ఖో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడకా ప్రసాద్, పీఈటీలు విద్యార్థులు పాల్గొన్నారు.



ఐక్యతతోనే హక్కుల సాధన : ఖలీల్

గుడివాడ : ముస్లింలు ఐకమత్యంతో హక్కులను సాధించుకోవాలని ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్ పిలుపునిచ్చారు. ముబారక్ సెంటర్‌లో ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం రాత్రి ముస్లిం జోడీయాత్ర సభ నిర్వహించారు. ఖలీల్ మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి, రాజకీయ రంగాల్లో ముస్లింలు బాగా వెనుకపడి ఉన్నారన్నారు. తొలుత నియోజకవర్గ పరిధిలోని ముస్లిం ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు నూర్, మొఘలా బేగ్, ఎస్.ఎం. అలీ, స్థానిక నాయకులు మహ్మద్ రఫీ, తాజుద్దీన్, నూర్ అహ్మద్, రహీమ్ పాల్గొన్నారు.



పేద విద్యార్థులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

మచిలీపట్నం టౌన్ : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోని బాలికల హాస్టల్‌కు రిటైర్డు టీచర్ సురేష్ ఆదివారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. పద్మావతి కళాశాల ప్రిన్సిపాల్ తలసిల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



కోటిలింగాచారికి విశ్వబ్రాహ్మణ సంఘం నివాళి

గుడివాడ : వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థాన పునర్నిర్మాణం కోసం పాతికేళ్ల క్రితం భారీ విరాళమిచ్చి నిర్మాణానికి సహకరించిన విశ్వబ్రాహ్మణ ప్రముఖులు కొణికి కోటిలింగాచారి ఆకస్మిక మృతి విశ్వబ్రాహ్మణ జాతికి తీరని లోటని విశ్వబ్రాహ్మణ సంఘ నేతలు పేర్కొన్నారు. దేవస్థానం ఆవరణలో ఆదివారం కోటిలింగాచారి సంస్మరణ సభ నిర్వహించారు. కోటిలింగాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘ నాయకులు యలమర్తి కోటేశ్వరరావు, రాచకుళ్ళ సురేష్‌బాబు, వసుధ బసవేశ్వరరావు, పిచ్చేశ్వరరావు, గానుగుల రాజా, భవిరి శంకరనాద్, చింతలూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించాలని అంగీకారపత్రం



గుడివాడ : సీఐటీయూ నాయకులు తమ్మిశెట్టి లక్ష్మణరావు పుట్టిన రోజు సందర్భంగా మరణానంతరం తన దేహాన్ని సిద్ధార్థ మెడికల్ కళాశాలకు అప్పగించాలం టూ అంగీకారపత్రాన్ని కుటుంబసభ్యుల ఆమోదంతో ఆదివారం సీపీఎం కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డికి అందించారు. సమాజానికి ఉపయోగపడాలనే ఆలోచన చేయడం అభినందనీయమన్నారు. భవన నిర్మాణ యూనియన్ నాయకులు రేపాని కొండ తదితరులు పాల్గొన్నారు.



గోమాతకు సీమంతం

చల్లపల్లి : లక్ష్మీపురం పంచాయతీ చింతలమడ గ్రామంలో ఆదివారం గోమాతకు సీమంతం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన బోనం నాగేశ్వరరావు కుమారులు వరప్రసాద్, కృష్ణారావు కుటుంబ సభ్యులు గోమాతకు సీమంతం నిర్వహించారు. గ్రామ ప్రముఖులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోమాతకు పూజలు చేసి, పసుపు, కుంకుమ సమర్పించారు.

ఎస్సై రవిచంద్రకుమార్‌కు వీడ్కోలు

పెడన : పెడన నుంచి బదిలీపై ఉంగుటూరు వెళుతున్న ఎస్సై రవిచంద్ర కుమార్‌కు స్టేషన్ సిబ్బంది, పురప్రముఖులు ఆదివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయనను దుశ్శాలువలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మా నించారు. ముఖ్యఅతిధిగా హాజరైన సీఐ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఉత్తమ సేవలతో రవిచంద్రకుమార్ ఇటు ఉన్నతాధికారులు, అటు ప్రజాప్రతినిధుల మన్ననలు అందుకున్నారని ప్రశంసించారు.

పెడన ఎస్సైగా సూర్యశ్రీనివాస్



పెడన : పెడన నూతన ఎస్సైగా సూర్య శ్రీనివాస్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఆత్కూరు నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సూర్య శ్రీనివాస్‌కు స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కరెంట్ అఫైర్స్ / జనరల్ ఎస్సే

భారత్ - ఫ్రాన్స్ ద్వైపాక్షిక సంబంధాలు

ఇద్దరు వ్యక్తుల మధ్యే కాదు, రెండు దేశాల మధ్య మిత్రత్వం దీర్ఘకాలం కొనసాగాలంటే భావసారూప్యత ఎంతో అవసరం. విపత్కర కాలంలో ఒకరికి ఒకరు వెన్నుదన్నుగా నిలవడం మరీ ముఖ్యం. ఫ్రాన్స్-భారత్‌ల మధ్య సుదీర్ఘ స్నేహ సంబంధాలు ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయి.

1980ల్లో మిరాజ్ యుద్ధ విమానాలను అందించడం మొదలు, 1982లో భారత్‌కు అణు ఇంధనాన్ని అందించాల్సిన అమెరికా సహకరించనప్పుడు, ఆ స్థానంలో ఫ్రాన్స్ భారత్‌కు అణు ఇంధన సరఫరా చేయడం వరకూ ఒక సహకార ధోరణి కనిపిస్తుంది. అనంతరం 1998లో భారత్ అణు పరీక్షలు జరిపినప్పుడు అమెరికా వంటి అగ్ర దేశాలన్నీ భారత్‌పై ఆంక్షలు విధించినా, ఫ్రాన్స్ మాత్రం ఆ పని చేయకుండా తన మిత్రత్వాన్ని చాటుకుంది.

ఇలాంటి సయోధ్య, స్నేహబంధం ఇటీవల మరోసారి రుజువైంది. తొలుత గత జూలైలో ప్రధాని మోదీని ఫ్రాన్స్ తమ 'బాస్టిల్ డే' పరేడ్‌కు ఆహ్వానించగా, ఈయేటి గణతంత్ర దినోత్సవ ముఖ్యఅతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్‌ను భారత్ ఆహ్వానించింది. ఈ పర్యటనల సందర్భంగా అనేక కీలక ఒప్పందాలు కుదిరిన నేపథ్యంలో, ఇరుదేశాల మధ్య సుదీర్ఘ స్నేహబంధం, నేటి ప్రపంచ పరిస్థితుల్లో అది మరింత బలపడాల్సిన అవసరం, సవాళ్లు చర్చనీయమైనాయి.

● ఇండో-ఫ్రాన్స్ సుదీర్ఘ ద్వైపాక్షిక బంధం

బహుళ ధ్రువ ప్రపంచం దిశగా భావసారూప్యం: ఫ్రాన్స్-భారత్ రెండూ ఎంతో భావసారూప్యం గల దేశాలు. ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో అమెరికా, రష్యా కూటములపరంగా ప్రపంచం చీలిపోయిన సందర్భంలోనూ, భారతదేశం ఏ కూటమివైపు మొగ్గుచూపకుండా అలీన(నాన్ ఎలైన్‌మెంట్) ఉద్యమ స్ఫూర్తిని ప్రదర్శించింది. అదేవిధంగా ఫ్రాన్స్ అమెరికాకు మిత్ర దేశమే అయినా కూడా తటస్థ వైఖరినే అవలంభించింది. అదేవిధంగా ఇరాన్‌పై అమెరికా దాడి సమయంలోనూ, బ్రిటన్ వంటి పాశ్చాత్య దేశాలు అమెరికాకు సహకరించినా, ఫ్రాన్స్ మాత్రం ఇరాక్‌పై అమెరికా దాడిని వ్యతిరేకించింది. భారత్ కూడా ఇలాంటి దాడులను ఎప్పుడూ సమర్థించలేదు. ఇటీవల రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయిల్-హమాస్ యుద్ధ పరిస్థితుల్లో కూడా రెండు దేశాలూ ఏ దేశానికీ మద్దతుగా నిలువలేదు. యుద్ధ విరమణనే కోరాయి. దాడులను ఖండించాయి.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో రష్యా, చైనా ఒక కూటమిగా, అమెరికా, పాశ్చాత్య దేశాలు మరోవైపు మోహరిస్తూ ఉన్న నేపథ్యంలో భారత్-ఫ్రాన్స్ తటస్థ కూటమిగా బహుళ ధ్రువ ప్రపంచం ఆవిష్కారానికి ఆస్కారం ఉంది. గ్లోబల్ సౌత్‌కు భారత్ నేతృత్వం వహిస్తూ, యూరోపియన్ యూనియన్‌కు ఫ్రాన్స్ ప్రాతినిధ్యంతో రెండు శక్తులనూ సమన్వయం చేయడం ద్వారా ఒక తటస్థ బహుళ ధ్రువ ప్రపంచం వైపు పయనించవచ్చు.

వ్యూహాత్మక సంబంధాలు: తొలినుంచే రెండు దేశాల మధ్య ఉన్న సుహృద్భావ వాతావరణం 1998లో వీటిమధ్య 'స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్(వ్యూహాత్మక భాగస్వామ్య) ఒప్పందానికి దారితీసింది. రక్షణ, భద్రతా రంగాల్లో సహకారం, అంతరిక్ష పరిశోధనల పరంగా, పౌర అణు ఇంధనపరంగా సహకారం ఈ ఒప్పందంలోని కీలక అంశాలు. భారతదేశ భౌగోళిక వ్యూహాత్మకత దృష్ట్యా ఫ్రాన్స్ తన ఇండో పసిఫిక్ ప్రాంతమైన 'రీ యూనియన్ ఐలాండ్'లో భారత వాయుసేనకు స్థావరం ఇవ్వడమే కాక, 2020లో 'ఇండియన్ ఓషన్ కమిషన్'లో భారత్‌కు అబ్జర్వర్‌గా స్థానం దక్కడానికి ఫ్రాన్స్ సహకరించింది. తద్వారా భారత్‌కు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఎంతో వ్యూహాత్మక ప్రయోజనాలు చేకూరాయి.

అదేవిధంగా ఇండో పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత కార్యకలాపాలు, సమ్మిళిత ప్రయోజనాలు, పరస్పర సహకారానికిగానూ ఏర్పడిన 'ఇండియా-ఫ్రాన్స్-ఆస్ట్రేలియా ట్రై లేటరల్ డైలాగ్'లో ఈ రెండు దేశాలూ కీలకపాత్ర పోషిస్తున్నాయి.



భారత్-ఫ్రాన్స్ వ్యూహాత్మక ద్వైపాక్షిక సంబంధాల 25వ వార్షికోత్సవం సందర్భంగా తమ బంధాన్ని 2047 వరకూ పొడిగించుకొనేందుకు 'హారిజన్ ఆఫ్ 2047 అగ్రిమెంట్' గత సంవత్సరం జరిగింది. దీంతో 1947లో భారత్-ఫ్రాన్స్ మధ్య ప్రారంభమైన దౌత్య సంబంధాలకు 2047 నాటికి వంద సంవత్సరాలు పూర్తవగా, 1998లో ఏర్పర్చుకున్న వ్యూహాత్మక సంబంధాలకు 50 ఏళ్లు పూర్తవతాయి.

రాజకీయ మద్దతు: భారత్‌కు ఐక్యరాజ్యసమితి శాశ్వత సభ్యత్వం ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన తొలి శాశ్వత సభ్య దేశం ఫ్రాన్స్. అంతేకాక మిసైల్ టెక్నాలజీ కంట్రోల్ రిజీమ్(ఎంటీసీఆర్), వాస్సెనార్ అగ్రిమెంట్, ఆస్ట్రేలియా గ్రూప్‌లలో భారత ప్రాతినిధ్యానికి కూడా ఫ్రాన్స్ ఇతోధికంగా సహకరించింది. జమ్మూ కాశ్మీర్ అం శంలో ఫ్రాన్స్ భారత్‌కు మద్దతు ఇవ్వడమే కాదు, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని కూడా ఖండిస్తూ వస్తోంది. అంతేకాక చైనాకు దీటైన ప్రత్యామ్నాయ శక్తిగా భారత్‌కు తన మద్దతును తెలుపుతూ వస్తోంది.

ఆర్థిక సంబంధాలు: ఇరుదేశాల మధ్య ఇటీవలకాలంలో విస్తృతస్థాయిలో వాణిజ్యం జరుగుతోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఇరుదేశాల మధ్య 13.4 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది.

భారత్ నుంచి ఫ్రాన్స్‌కు ఏడు బిలియన్ డాలర్లపైగా ఎగుమతులు పెరిగాయి. అదేవిధంగా భారతదేశంలో ప్రత్యక్ష పెట్టుబడుల్లో 1.64 శాతం సమకూర్చుతూ భారత్‌లో విదేశీ పెట్టుబడులపరంగా ఫ్రాన్స్ 11వ స్థానంలో నిలిచింది. భారత్‌లో ఫ్రాన్స్‌కు చెందిన దాదాపు వెయ్యి సంస్థలు(ఎస్టాబ్లిష్‌మెంట్స్) 20 బిలియన్ డాలర్ల టర్నోవర్ కలిగి మూడు లక్షలమందికి ఉపాధిని కల్పిస్తున్నాయి. అదేవిధంగా భారత్‌కు చెందిన 150 కంపెనీలు ఫ్రాన్స్‌లో ఏడువేలమందికి ఉపాధినిస్తున్నాయి. ఇండో-ఫ్రాన్స్ అడ్మినిస్ట్రేటివ్ ఎకనామిక్ అండ్ ట్రేడ్ కమిటీ(ఏఈటీసీ) ద్వారా భారత్-ఫ్రాన్స్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాల పెరుగుదలకు, వ్యాపార అవరోధాల పరిష్కారానికి కృషి జరుగుతోంది.

(మిగతా రేపటి దిక్సూచి పేజీలో)



ఎం.బాలలత,
సివిల్స్ మెంటార్

దిక్సూచి DIKSUCHI

ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం

మౌర్య సామ్రాజ్యం

భారతదేశంలో తొలిసారి గొప్ప పరిపాలనను అందించిన వారు మౌర్యులు. వీరు విశాల భారతదేశాన్ని ఆక్రమించారు. వాయువ్యంలో గ్రీకులను, మగధలో నంద వంశస్థులను నిర్మూలించారు. 'పాటలీపుత్రం' రాజధానిగా క్రీ.పూ.322 నుంచి క్రీ.పూ.185 వరకు పరిపాలించారు.

మౌర్యుల చరిత్రకు ఆధారాలు

మౌర్యుల చరిత్రకు అనేక సాహిత్య పురావస్తు ఆధారాలతోపాటు గ్రీకు, చైనా చరిత్రకారుల రచనలు లభించాయి.

కౌటిల్యుని అర్థశాస్త్రం: సంస్కృతంలో రాసిన ఈ గ్రంథం మౌర్యుల పరిపాలన విధానాలు, చంద్రగుప్తుని రాజకీయ, రాజనీతి సిద్ధాంతాలను తెలియజేస్తుంది.

విశాఖదత్తుని ముద్రారాక్షసం: నందవంశంలోని చివరి రాజైన ధననందుని చంద్రగుప్త మౌర్యుడు ఓడించి, వారి రాజ్యాన్ని ఆక్రమించుకున్నట్లు రాసి ఉంది. ఈ గ్రంథంలో విశాఖదత్తుడు మౌర్యులను 'హీనకులస్థులు'గా పేర్కొన్నాడు.

హేమచంద్రుని పరిశిష్టపర్వణ్: ఈ గ్రంథంలో చంద్రగుప్త మౌర్యుడు జైనమతంలోని 'దిగంబర'శాఖను తన గురువైన 'బద్రబాహు' ద్వారా స్వీకరించిన విధానం రాసి ఉంది.

విదేశీ గ్రంథాలు: గ్రీకు రాయబారి మెగస్తనీస్ తన 'ఇండికా' గ్రంథంలో పాటలీపుత్రంలోని పరిపాలన, సమాజంలోని మతం, స్త్రీల దుస్థితి, ఆర్థిక రంగాల గురించి రాశాడు. చైనా యాత్రికుడు ఫాహియాన్ గుప్తు ల కాలంలో భారతదేశం సందర్శించినప్పటికీ మౌర్యుల కాలం నాటి సామాజిక విధానాన్నే వివరించాడు.

అశోకుని శిలాశాసనాలు: భారతదేశంలో తొలిసారిగా అశోకుడు అనేక శాసనాలు వేయించాడు. బ్రాహ్మి లిపి, పాళి భాషలో అనేక శాసనాలున్నప్పటికీ, సంస్కృతంలో మాత్రం చెక్కించలేదు. దీనికి ముఖ్య కారణం ఆ కాలంనాటి ప్రజల వాడుక భాష 'పాళి' కావడం. సార్‌నాథ్, మస్కి, రుమిండై, కౌశాంబి, రాయలసీమలోని కర్నూలులో ఎర్రగుడి, రాజుల మందగిరి వద్ద అశోకుని శాసనాలు లభించాయి.

మౌర్యుల రాజకీయ చరిత్ర(322 - 185 క్రీ.పూ.)

మౌర్య వంశస్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు. అలెగ్జాండర్ సేనాని సెల్యూకస్ నికేటర్‌ను ఓడించి ప్రస్తుత ఆఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్- ఇరాన్ సరిహద్దులను ఆక్రమించాడు. గ్రీకులు చంద్రగుప్త మౌర్యున్ని 'యాండ్రకోటస్'గా పేర్కొన్నారు. చంద్రగుప్త మౌర్యుడు గ్రీకులతో వివాహ సంబంధాలు కుదుర్చుకున్నాడు. అందుకు ప్రతిఫలంగా వారి నుంచి అరకోషియా(కాందహార్), కాబూల్, గెడోసియా(బెలూచిస్థాన్), మీరట్ మొదలైన ప్రాంతాలను కైవసం చేసుకున్నాడు. చివరికి చంద్రగుప్త మౌర్యుడు జైనమతం స్వీకరించాడు. కర్ణాటకలోని మైసూర్ వద్ద గల చంద్రగిరి పర్వతంపై 'సల్లేఖన' వ్రతం(ఉపవాస దీక్ష) చేపట్టి మరణించినట్లు జైన గ్రంథాల్లో ఉంది.

బిందుసారుడు(297- 273 క్రీ.పూ.): చంద్రగుప్త మౌర్యుని కుమారుడు. ఇతనికి 'సింహసేనుడు' 'అమిత్రఘాత' అనే బిరుదులున్నాయి. బిందుసారునికి సిరియా రాజు మొదటి అందయోకస్‌తో మంచి స్నేహం ఉండేది. స్నేహానికి గుర్తుగా ద్రాక్షరసాన్ని, అత్తిపండ్లను బిందుసారునికి కానుకలుగా పంపేవాడు. తారాచంద్ అనే బౌద్ధటిబెట్ చరిత్రకారుడు బిందుసారుడిని రెండు సముద్రాల మధ్య ప్రాంతాన్ని పాలించినవాడు అని తన రచనల్లో పేర్కొన్నాడు. బిందుసారుని కాలంలో తక్షశిల రాష్ట్రంలో సైనిక తిరుగుబాటు జరిగింది. దీనిని యువరాజైన అశోకుడు కఠినంగా అణచివేశాడు. బిందుసారుడు చివరి దశలో 'అజీవకమతం'ను స్వీకరించాడు. బిందుసారుడు నాగార్జున గుహలో మరణించినట్లు, అందుకే వాటిని అజీవక మతస్థులకు అంకితం చేసినట్లు కొన్ని గ్రంథాల్లో రాసి ఉంది.

అశోకుడు(273 - 232 క్రీ.పూ.): బిందుసారుని కుమారుడు అశోకుడు. తన పట్టాభిషేకం సందర్భంగా రాజ్యంలో ఉన్న యుద్ధఖైదీలను విడుదల చేశాడు. భారతదేశంలో శాసనాలు ముద్రించిన తొలిరాజు. బ్రాహ్మిలిపిలో పాళి భాషలో గల అశోకుని శాసనాలను జర్మనీకి చెందిన జేమ్స్‌ప్రిన్సెస్ అనే చరిత్రకారుడు తొలిసారిగా గుర్తించి, చదివాడు. అశోకుడు వాయువ్య ప్రాంతంలో సెబాష్‌ఘర్, మన్సార శాసనాలు; ఆఫ్ఘానిస్థాన్‌లో ఖుంతహాల్ శాసనం చెక్కించాడు. సిరియా రాజు రెండో అంటియోకస్‌తో, ఈజిప్ట్‌రాజు ఫిలడేల్ఫస్‌తో, మాసిడోనియా రాజు అంటియోగానస్‌తో, సైరస్‌రాజు మాగాస్‌తో, ఎపిరస్ రాజు అలెగ్జాండర్‌తో మంచి స్నేహసంబంధాలు కొనసాగించాడు.

సామ్రాజ్యకాంక్షతో కళింగపై దండయాత్ర చేశాడు. ఈ యుద్ధం తరవాత అశోకుడు బౌద్ధ దీక్షను స్వీకరించాడు. 3వ బౌద్ధమత సమావేశాన్ని పాటలీపుత్రలో నిర్వహించాడు. 'దేవానాంప్రియ', 'ప్రియదాసి' అనే బిరుదులు అశోకునికి ఉన్నాయి. నైతిక సూత్రాలు ప్రచారం చేయడానికి 18 మంది దర్మమహా మాత్రులను అశోకుడు నియమించారు. దయ, దాతృత్వం, సంక్షేమం ముఖ్యమైన లక్షణాలు 'ధర్మ' సూత్రంలో పేర్కొన్నారు. 232 క్రీ.పూ.లో అశోకుడు మరణించాడు.

చివరి మౌర్యరాజులు: అశోకుడి మరణం తరవాత కుణాలుడు రాజ్యానికి వచ్చాడు. ఈ కాలంలో మౌర్య సామ్రాజ్యం రెండుగా చీలిపోయింది. తరవాత వచ్చిన రాజులు దాదాపు 50 సంవత్సరాలు పాలించారు. చివరి మౌర్య రాజైన బృహద్రదుడిని, అతని సేనాని పుష్యమిత్రుడు వధించి మగధను ఆక్రమించి శుంగ వంశాన్ని స్థాపించాడు.



సమాజం పరిస్థితులు: మౌర్యుల కాలంలో బానిస వ్యవస్థ లేదని మెగస్తనీస్, ఉండేదని కౌటిల్యుడు తమ రచనల్లో పేర్కొన్నారు. బహుభార్యత్వం, బాల్య వివాహాలు, సతీసహగమనం మౌర్యుల పాలనలో సాధారణం. వ్యభిచార వృత్తి ఉండేదని డియోడోరస్ రాశాడు. 8 రకాల వివాహాలు జరిగేవని, వీటితో పాటు స్వయం వరం, రాక్షస వివాహం, గాంధర్వ వివాహం కూడా ఉండేవని చరిత్రకారులు పేర్కొన్నారు. మౌర్యులు మద్యపాన ప్రియులు అని మెగస్తనీస్ వ్యాఖ్యానించాడు. ప్రజలు గోధుమ, బార్లీని ప్రధాన ఆహారంగా తీసుకునేవారు. నూలు, పట్టు, వస్త్రాలకు ప్రాధాన్యం ఇచ్చేవారు. బంగారం, వెండి, రత్నాలు కలిగిన ఆభరణాలు ధరించేవారు. జూదం ఆడటం, జంతువులతో పోరాటాలు, మల్ల యుద్ధాలు, ఉత్సవాలు వీరి వినోదాలు.



డాక్టర్ ఐ.నీలా
అసిస్టెంట్ ప్రొఫెసర్
ప్రభుత్వ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, సూర్యాపేట

మౌర్యుల పరిపాలన విధానం

భారతదేశ చరిత్రలో ఏ రాజవంశానికి లేని కేంద్రీకృత పాలన వ్యవస్థ మౌర్యుల కాలంలో కన్పిస్తుంది. అశోకుడు పాటలీపుత్రం కేంద్రంగా ఉంటూ మారుమూల గ్రామమైన సిద్ధాపురంలోని విషయాలను తెలుసుకునేవాడు. మౌర్యులకున్న విస్తృత అధికార యంత్రాంగం చరిత్రలో ఏ రాజవంశంలోనూ కన్పించదు. నిరపేక్ష, నిరంకుశ రాజరికం అధికారాలు చెలాయించేవారు. దేశచరిత్రలోనే తొలిసారిగా శ్రేయో రాజ్యం స్థాపించారు. వీరి పాలనలో మూడు దశలు ప్రధానంగా కన్పిస్తాయి అవి..కేంద్ర ప్రభుత్వం, ప్రాంతీయ ప్రభుత్వం, స్థానిక పాలన.

కేంద్ర ప్రభుత్వం: రాజుకు సహాయం చేయడానికి మంత్రిపరిషత్ ఉండేదని మెగస్తనీస్ తన ఇండికా గ్రంథంలో రాశాడు. పాలనలో ఆయా విభాగాలను పర్యవేక్షించడానికి 32 మంది అధ్యక్షులు ఉండేవారు. వీరిలో 'సన్నిదాత', 'కోశాధికారి', 'సంహార్తి' పన్నులు వసూలు చేసే అధికారులు.

ప్రాంతీయ పాలన: పాలన సౌలభ్యం కోసం మౌర్యులు తమ సామ్రాజ్యాన్ని నాలుగు ప్రాంతాలుగా, ఆహారాలుగా, రాష్ట్రాలుగా విభజించారు. తూర్పు ప్రాంతానికి తోసలి; పశ్చిమ ప్రాంతానికి తక్షశిల; మధ్య ప్రాంతానికి ఉజ్జయిని, అవంతి; దక్షిణ ప్రాంతానికి సువర్ణగిరి ముఖ్యస్థానాలు. రాష్ట్రాలకు పాలనాధికారులను కుమార మాత్యులు అని అంటారు. వీరికి సహాయంగా రజుక, యుక్త అనే అధికారులు ఉంటారు. 'పురుష' అనే అధికారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమాచారం అందించేవారు.

స్థానిక పాలన: స్థల లేదా స్థానిక ప్రధాన పాలన విభాగాలు. వీటి పాలనను స్థానిక, గ్రామిక నిర్వహించేవారు. పాలనలో చివరి భాగం గ్రామం. గ్రామణి పాలన బాధ్యతలు నిర్వహిస్తారు.

నగర పాలన: మెగస్తనీస్ తన ఇండికాలో 30 మంది సభ్యులతో 6 కమిటీలను పురపాలక సంఘం నిర్వహించినట్లు రాశాడు.

సైనిక పాలన: మెగస్తనీస్ రచనల్లో పాటలీపుత్ర నగర పాలన గురించి ఉంది. ఒక్కో కమిటీతో ఐదుగురు సభ్యుల చొప్పున సైనిక పాలన బాధ్యతలు నిర్వహించారు. కాల్బలం, సైనిక జీతభత్యాల నిర్వహణ. అశ్వికదళం, గజదళం, రథబలం, నౌకాదళం ముఖ్యమైన విభాగాలు. సైనిక చికిత్సలకు అంబులెన్స్ వ్యవస్థ ఉండేదని చాణక్యుడు రాశాడు. సైన్యంలో ఆరు లక్షల కాల్బలం, 30 వేల అశ్వదళం, 9 వేల గజబలం ఉండేదని 'ప్లీని' తన నేచురల్ హిస్టరీ గ్రంథంలో రాశాడు.

అమెరికాలో 'కాండిడా ఆరిస్' కలకలం

వాషింగ్టన్, ఫిబ్రవరి 4: అగ్రరాజ్యం అమెరికాను 'కాండిడా ఆరిస్' అనే ప్రాణాంతక ఫంగల్ ఇన్ఫెక్షన్ కలవరపెడుతోంది. వాషింగ్టన్‌లో నెల రోజు ల వ్యవధిలోనే నలుగురు వ్యక్తులకు ఈ ఇన్ఫెక్షన్ సోకింది. ఈ అరుదైన ఫంగస్ అత్యంత హానికరమని, దీని బారినపడిన వారిలో మరణాల రేటు అధికంగా ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రోగ నిరోధక శక్తి తక్కువున్నవారికి ఇది తొందరగా సోకుతుందని, పలు ప్రభావవంతమైన యాంటీ ఫంగల్ ఔషధాలు సైతం దీని చికిత్సలో ప్రభావం చూపలేకపోతున్నాయని చెబుతున్నారు. దీనికి సులభంగా వ్యాప్తిచెందే లక్షణాలు ఉండడంతో.. చాలా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

మెట్రోలో అసభ్యంగా ప్రవర్తిస్తే రూ. 10 వేల ఫైన్

బెంగళూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మహిళా ప్రయాణికులపై లైంగిక వేధింపులను నియంత్రించేందుకు బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బీఎంఆర్‌సీఎల్) ప్రత్యేక చర్యలకు సిద్ధమైంది. లైంగిక వేధింపులకు పాల్పడితే రూ.10 వేలు జరిమానా విధించనున్నారు. గతంలో రూ.500 ఉన్న జరిమానా మొత్తాన్ని ఏకంగా రూ.10 వేలకు పెంచారు. ఇటీవల ఓ మహిళ పట్ల ఓ వ్యక్తి అనుచితంగా ప్రవర్తించిన అంశం వెలుగులోకి వచ్చింది. దీంతో మెట్రో రైలు, స్టేషన్లలో అనుచితంగా ప్రవర్తించేవారికి తగిన గుణపాఠం చెప్పాలనే ఈ నిర్ణయం తీసుకున్నారు.

సాగర్ స్వాధీనంపై మళ్లీ కేంద్రం సమీక్ష

- 16న రెండు రాష్ట్రాల సీఎస్‌లతో భేటీ
- ప్రాజెక్టుల అప్పగింతపై తుది నిర్ణయానికి చాన్సు

అమరావతి, ఫిబ్రవరి4 (ఆంధ్రజ్యోతి): కృష్ణా నదిపై ఆంధ్ర, తెలంగాణ నిర్మించిన ప్రాజెక్టులను.. ప్రధానంగా నాగార్జున సాగర్‌ను కృష్ణానదీ యాజమాన్య సంస్థ (కేఆర్ఎంబీ)కు కట్టబెట్టే దిశగా కేంద్రం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ నెల 16న సాగర్ ప్రస్తుత స్థితిపై రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో సమీక్ష నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు వారికి కేంద్ర జలశక్తి శాఖ సమాచారం పంపింది. అదే రోజు సాగర్ అప్పగింతపై తుది నిర్ణయం తీసుకోవాలని భావిస్తోంది. గతేడాది నవంబరు 29న అర్ధరాత్రి.. కొద్దిగంటల్లో తెలంగాణ ఎన్నికల పోలింగ్ ఉందనగా.. సాగర్‌ను ఏపీ పోలీసు బలగాలు ఆక్రమించుకోవడాన్ని కేంద్రం సీరియస్‌గా తీసుకున్న సంగతి తెలిసిందే. డిసెంబరు 1నుంచి వరుసగా కేంద్ర హోం, జలశక్తి శాఖల కార్యదర్శులు అజయ్‌భల్లా, దేబర్షి ముఖర్జీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. సాగర్, శ్రీశైలం సహా కృష్ణా నదిపై రెండు రాష్ట్రాల అధీనంలోని ప్రాజెక్టులూ.. అవుట్‌లెట్‌లనూ అప్పగించాల్సిందేనని కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. అవి బోర్డు పరిధిలోకి వస్తే.. ఆటోమేటిగ్గా కేంద్ర భద్రతాబలగాల పహారాలోకి వెళ్లిపోతాయని చెబుతోంది. అయితే ఈ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి ఇచ్చేందుకు తెలంగాణ అంగీకరించడం లేదు. ఆ రాష్ట్రం అప్పగిస్తేనే తామూ స్వాధీనపరుస్తామని ఏపీ మెలిక పెడుతోంది. ఈ నెల 1న హైదరాబాద్‌లోని కేఆర్ఎంబీ కార్యాలయంలో చైర్మన్ శివనందన్‌కుమార్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో.. తెలంగాణ తన వాదనను పునరుద్ఘాటించింది. గత నెల 17న కేంద్ర హోం, జలశక్తి కార్యదర్శుల సమక్షంలో జరిగిన సమావేశం మినిట్స్‌ను సవరించాలని పట్టుబట్టింది. మరోవైపు.. ఒకటో తేదీనాటి సమావేశం మినిట్స్‌ను బోర్డు శుక్రవారం విడుదల చేసింది. ఈ మినిట్స్‌లో ప్రాజెక్టుల అప్పగింతపై తెలంగాణ పితలాటకం పెట్టడంపై కేంద్రం అసహనం వ్యక్తం చేస్తోంది. దీంతో.. మినిట్స్‌లోని అంశాలను సీరియస్‌గా తీసుకుంది. వాటిని పరిశీలించిన వెంటనే.. 16వ తేదీన నాగార్జున సాగర్‌పై సమీక్షకు రావాలని సీఎస్‌లు కేఎస్ జవహర్‌రెడ్డి, శాంతికుమారిని ఆదేశించింది.

ఖర్చు మీది.. నిర్వహణ మాది

ప్రాజెక్టులు, అవుట్‌లెట్లను అప్పగించిననాటి నుంచి అవన్నీ పూర్తిగా తమ నియంత్రణలోకి వచ్చేస్తాయని బోర్డు చైర్మన్ శివనందన్‌కుమార్ ఒకటో తేదీ నాటి భేటీలో స్పష్టం చేశారు. 'వీటిలో పనిచేస్తున్న సిబ్బందికి జీతభత్యాలు మా ద్వారానే బట్వాడా చేయాల్సి ఉంటుంది. అందుచేత రెండు రాష్ట్రాలూ సిబ్బందికి సంబంధించిన వాస్తవ సమాచారం క్రోడీకరించి మాకు అందజేయాలి. ఇకపై అవుట్‌లెట్లకు మరమ్మతులు చేపట్టాలంటే ముందస్తుగా మా ఆమోదం తీసుకోవాలి. అవుట్‌లెట్ల నిర్వహణకు భారీ వ్యయం అవుతుంది. ఆ భారాన్ని రెండు రాష్ట్రాలూ భరించాల్సిందే. నిధులు విడుదల చేయాల్సిందే' అని శివనందన్‌కుమార్ స్పష్టం చేశారు. వాస్తవానికి కృష్ణానదిపై నిర్మించిన ప్రాజెక్టులను తమకు స్వాధీనపరచాలని కేఆర్ఎంబీ గడచిన తొమ్మిదేళ్లుగా కోరుతున్నా.. తెలంగాణ మాత్రం ఎప్పటికప్పుడు దాటవేస్తూ వస్తోంది. గత నెల 17వ తేదీన జరిగిన సమావేశంలో ప్రాజెక్టులను తక్షణమే అప్పగించాలని.. ఇందుకు వారం రోజులు గడువిస్తున్నామని కేంద్ర జలశక్తి శాఖ ఆదేశించింది. కేంద్ర నిర్ణయాన్ని తెలంగాణ వ్యతిరేకించింది. మినిట్స్‌లో తమ అభ్యంతరాలను చేర్చి సవరించాలని కృష్ణా బోర్డు సమావేశంలో డిమాండ్ చేసింది. కేఆర్ఎంబీకి నిర్వహణ వ్యయం కోసం నిధులిచ్చేందుకూ అంగీకరించలేదు. సాగర్ డ్యాంపై తమ భూభాగంలోని గేట్లకు కేంద్ర బలగాల పహారా అవసరం లేదని కూడా స్పష్టం చేసింది. ఏకాభిప్రాయం లేని ఈ పరిస్థితుల్లో.. త్వరలో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో.. కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత, వాటి నిర్వహణకు రూ.వందల కోట్ల విడుదల ఇప్పట్లో ఉండదని ఏపీ జల వనరుల శాఖ వర్గాలు చెబుతున్నాయి.





రాష్ట్ర హోదా కోసం లద్దాఖ్ వాసుల భారీ ర్యాలీ

లేహ్, ఫిబ్రవరి 4: భారీగా కురిసిన మంచుతో గడ్డకట్టిన లేహ్ నగరం వీధుల్లో కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ వాసులు ఆదివారం ఆందోళన చేశారు. మహిళలతో సహా వేలాది మంది పాల్గొన్నారు. తమ ప్రాంతానికి రాష్ట్ర హోదా ఇవ్వాలని, ఈశాన్య రాష్ట్రాలకు మాదిరిగానే రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌ను వర్తింపజేసి తమ భాష, సంస్కృతులను కాపాడాలని, తమ కోసం ప్రత్యేకంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో లద్దాఖ్.. జమ్ము-కశ్మీర్ రాష్ట్రంలో అంతర్భాగంగా ఉండేది. ఆర్టికల్ 370ని రద్దు చేసి, ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చారు. కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చిన తరువాత తమ ప్రాతినిధ్యం తగ్గినట్టు లద్దాఖ్ వాసులు భావిస్తున్నారు. జమ్మూ-కశ్మీర్ రాష్ట్రంగా ఉన్నప్పుడు ఈ ప్రాంతం నుంచి నలుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు ఉండేవారు. ఇప్పుడు ప్రజాప్రతినిధులంటూ లేకుండా పోయారని అంటున్నారు.



ఆర్‌కే బీచ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్లోటింగ్ బ్రిడ్జి

అలలపై అలా అలా...!

- విశాఖ తీరంలో చకచకా ఫ్లోటింగ్ బ్రిడ్జి నిర్మాణ పనులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): విశాఖ సాగర తీరంలో ఫ్లోటింగ్ బ్రిడ్జి సందర్శకులను అలరించనుంది. ఆర్‌కే బీచ్‌లో ఏర్పాటు చేస్తున్న సముద్రంలో తేలియాడే (ఫ్లోటింగ్) వంతెన పనులు జోరుగా సాగుతున్నాయి. విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) పర్యాటకుల కోసం ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టింది. ప్లాస్టిక్ బ్లాకులతో తీరం నుంచి సముద్రంలో కొంత దూరం వరకు బ్రిడ్జి నిర్మిస్తున్నారు. సముద్ర అలలకు ఈ బ్రిడ్జి పైకి, కిందకు లేస్తూ పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుంది. ఈ బ్రిడ్జి నిర్మాణ బాధ్యతను ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించారు. ఆదివారం సాయంత్రానికి 30 శాతం మేర పనులు పూర్తి చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. మరో రెండు, మూడు రోజుల్లో దీన్ని అందుబాటులోకి తీసుకువస్తామని చెబుతున్నారు. ఆర్‌కే బీచ్‌కు ఇది సరికొత్త ఆకర్షణగా నిలుస్తుందని అధికారులు భావిస్తున్నారు.

కారు ఢీకొని ఇద్దరి దుర్మరణం

- మరో ఇద్దరికి గాయాలు.. ఉరవకొండలో ఘటన

ఉరవకొండ, ఫిబ్రవరి4: అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం బూదగవి గ్రామ సమీపాన ఆదివారం ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. కారులోని ఇద్దరు గాయపడ్డారు. జిల్లాలోని విడపనకల్లు మండలకేంద్రానికి చెందిన రామాంజనేయులు(48), రాజు(27) బేల్దారి పనికెళ్తుంటారు. ఆదివారం ఉరవకొండలో పని ముగించుకుని ద్విచక్రవాహనంపై విడపనకల్లుకు వెళ్తుండగా, బూదగవి సమీపాన బళ్లారి నుంచి అనంతపురం వైపు వెళ్తున్న కారు ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న రామాంజనేయులు అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన రాజును ఉరవకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం అక్కడి నుంచి అనంతపురం తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కారులో ప్రయాణిస్తున్న కర్ణాటకలోని బళ్లారి వాసులు అభిషేక్, శుక్లా గాయపడ్డారు. రామాంజనేయులుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజుకు భార్య, ఏడాదిలోపు పాప ఉంది. మృతదేహాలను చూసి కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. మావోయిస్టు మృతి

దుమ్ముగూడెం ఫిబ్రవరి 4: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో ఆదివారం జరిగిన ఎన్‌కౌంటర్లో ఒక గుర్తు తెలియని మావోయిస్టు మృతిచెందాడు. బెజ్జి అటవీప్రాంతంలో కుంట ఏరియా కమిటీ ఏసీఎంలు సోడి గజేంద్ర, పొడియం హడమా, ఎల్‌ఓఎస్ కమాండర్ కోసీలతో కలిసి పదిహేను నుంచి 20 మంది మావోయిస్టులు సంచరిస్తున్నారని పోలీసులకు సమాచారం అందడంతో డీఆర్జీ, బస్తర్ ఫైటర్స్, సీఆర్‌పీఎఫ్ దళాలు ఆ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా నగరం-పంతాబేజీ అటవీప్రాంతంలో ఇరువర్గాల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. సంఘటనా స్థలంలో మావోయిస్టు మృతదేహంతోపాటు నాటు తుపాకీ, రైఫిల్, సామగ్రి దొరికాయి.